ంధ్రపత్రిక

త్ర వార పత్రిక

ల్లల

సరా

ంచిక

ళాలు

0-'54



HRA PATRIKA ILLUSTRATED WEE



కొంటె చూపు



4 ఔషధములు చేరినట్టిది



అనాసిన్ శాస్త్రయుక్తంగా నాలుగు ఔషధముల కలియకతో తయారింప బడినది. త్వరితంగ బాధనివారణకై హామీయిచ్చుటకు కారణం, ఇందులో కలసియుండు ఈ ఔషదములే.


1. క్వైనైన్: అధిక శక్తినిచ్చు ఔషధమని మరియు జ్వర నివారిణియని ప్రఖ్యాతిగాంచిన ఔషధ సమ్మేళనం. జ్వరాన్ని తగ్గించడంలో సాటిలేనిది.

2. కఫీన్: బలహీనతకు మరియు చిక్కిపోయినందులకు తగిన ఔషధమని విరివిగా వాడబడుచున్నది.

3. ఫినాసిటిన్: తీవ్రమైన బాధానివారణి మరియు జ్వర నివారిణియని ఖ్యాతిచెందినది.

4. అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్: ఇది తలనొప్పి మరియు అలాటి వివిధ బాధలను పోగొట్టుటకు ఉపయోగపడుచున్నది.

వైద్యశాస్త్ర రీత్యా గల ఈ సమ్మేళన శక్తిచేత అనాసిన్ మాత్రం, త్వరితంగాను, నిరపాయంగాను, దృఢంగాను, బాధలనుండి, తలనొప్పి, జలుబు జ్వరం, దంతపు పోట్లు, కండరముల పోట్లు, వాయువు నొప్పులు మొదలగు బాధలను నివారించును.





ఎల్లప్పుడును

అనాసిన్

బిళ్ళలే

కావలెననికోరండి

*2 మాత్రలుగల పాకెట్టులందును. మరియు 12 మాత్రలుగల అపహరించలేని డబ్బాలందును దొరకును.

సంవత్సర చందా
రు. 12-0-0
విడిప్రతిక 4 అ.

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

Founder : K. NAGESWARA RAO

సంపుటము 48
సంచిక 6
6-10-54

జయ ఆశ్వయుజ శుద్ధ నవమి బుధవారం

బహుమతులు

మంచి కథ:

'నా నీ' - టి. శేషతల్పశాయి (15 సం), తడ.

మంచి బొమ్మలు:

1. 'కాగితపు పడవలు' - జల్లేపల్లి వీరభద్రశర్మ (13½ సం), విజయనగరం.
2. 'నేను, మా సంగీతంమాష్టారు' - మట్టెగుంట కస్తూరిబాయి గాంధి (10 సం), రాజమండ్రి.
3. 'ఊరికి' - మంత్రిప్రగడ సీతారామ్ (4 సం), నెల్లూరు.

దసరా సంచిక


మళ్ళీ దసరా పండగ వచ్చింది. ఈసారి దేవీ నవరాత్రోత్సవంలో ఆంధ్రరాష్ట్రపు ప్రథమ వార్షికోత్సవంకూడా కలిసి వచ్చింది కనుక ఈ ఏడాది మా దసరా సంచిక ఈ రెండుఉత్సవాల ఉత్సాహానికి చిహ్నంగా, ఆంధ్ర జాతి జయపతాకంగా వెలువడుతూండడం మా అదృష్టం

ఈ సంవత్సరపు పోటీలకు సహ్రసాధికంగా బాల బాలికలు కథలు, గేయాలు, చిత్రాలు పంపించారు. చిత్రరచనలో అనేకమంది చక్కని అభిరుచీ, భావాలకురూపం కల్పించడంలో మంచినైపుణ్యమూ చూపించారు కథా రచనలోకూడా కిందటేడాదికంటె విషయ వైవిధ్యం ఎక్కువ కనపడింది. పోతే గేయాలు మాత్రం సంతృప్తి కలిగించలేకపోయాయి. అందువల్ల ఈ సంవత్సరం గేయానికి బహుమతి ఇవ్వడం జరగలేదు. దీనికి బదులు చిత్రాలు మూడింటికి విడివిడిగా మూడుబహుమతులు ఇస్తున్నాము.

వచ్చినచిత్రాలలో ఆరేళ్లలోపు బాల బాలికలు పంపినవాటినీ, ఆరేళ్ళ మొదలు పదేళ్ళలోపు, ఆపైన పదిహేనేళ్ళలోపు బాల బాలికలు పంపినవాటినీ మొత్తం మూడురకాలుగా విడదీసి - మళ్ళీ వాటిలో ఊహాలూ వాటికిచేసే రూపకల్పనా వారివయస్సుతో సరితూగినవాటినే పోటీకిస్వీకరించాము అలాస్వీకరించిన వానిలో మూడు వర్గాలలో ముగ్గురికీ బహుమతులు నిర్ణయించబడినాయి. ఇంక ఉన్న వాటిలో మంచి కథకి ఒక బహుమతి నిర్ణయించబడింది. పిల్లలు పంపిన గేయాలు అట్టే తృప్తి కలిగించనందువల్ల ఈ పండుగను పురస్కరించుకుని పిల్లల కోసం కొందరు పెద్దలు పంపిన గేయాల్ని [illegible]చాం. ఇంక ఫొటోలుతప్ప [illegible]రవన్నీ పిల్లలు పంపినవే ప్రచురించబడ్డాయి. పిల్లలు ఎంత ఉత్సాహంతో చిత్రాలు పంపారో అంత ఉత్సాహంతోనూ నలభై వరకూ బొమ్మలు ప్రచురించాం. మిగిలిన బొమ్మల్లో కొన్ని క్రమేణా వారపత్రికలో ప్రచురించబడతాయి.

ఈ పోటీకి అత్యంత ఉత్సాహంతో బొమ్మలు, కథలు, గేయాలు పంపిన బాల బాలికలందరికీ పండుగనాడు మా ఆశీస్సులు.

★



"ఊరికి"

—మంత్రిప్రగడ సీతారామ్ (4) నెల్లూరు.

నేను, మా సంగీతం మేష్టారు

—మల్లెగుంట కస్తూరిబాయి[illegible]ధి (10) రాజమండ్రి.



బహుమతి పొందిన చిత్రం



కాగితపు పడవలు —ఇల్లెపల్లి వీరభద్ర శర్మ, (13½ సం

*



"సరస్వతీ నమస్తుభ్యమ్"

—ఎన్. రామకృష్ణ, మధూరం.

శారదాస్తుతి

శరదిందు చంద్రికలు
చిరునవ్వులో మెరయు
అరవిందసుందరీ-
కమలాసనరాణి!

మృదుల మధురంబైన
పలుకు లాలికించుమా
లలిత సుందరమూర్తి
రమణీయ గాత్రి!

అన్ని విద్యలలోన
అభివృద్ధి మాకొసగి
అనుదినము మమ్ములను
ఆదరించుము జననీ!!

నీదు చల్లని చూపు
మాపైని ప్రసరించి-
మాకు కలిగించుమా
మహిత కవితాశక్తి!

పిల్ల చదువులకీవు
పెద్దవమ్మా వాణి!
సొగసు పలుకులరాణి
కచ్ఛపీ స్వరపాణి!!

పువ్వులక్షతలు తెచ్చి
పొగడ, మల్లెలు తెచ్చి
శారదమ్మా నిన్ను-
చేరికొల్చెదమమ్మ!!

శ్రీనివాస కాశ్యప



గురుదేవ్ —చేమకూర సిరిదేవి (౮) మద్రాసు.

నానీ



టి. శేషతల్పశాయి (14 సం)



బహుమతి పొందిన కథ [అం]

'నాన్నగారూ! నాన్నగారూ! అయ్యవారు నాల్గురోజుల నించి రావటంలేదు. జీతమియ్యకండి' అన్నాడు నానీ అయ్యవారి మీద అక్కసు వెళ్ళబోస్తూ. గది గడపలో నుంచున్న విజయ, వరండాలో నుంచున్న రామారావుగారు ఒక్కసారి ఆశ్చర్యచకితులయ్యారు. అయ్యవారు తన కొడుకు దుడుకుతనానికి ఏమనుకుంటాడోనని మెల్లిగా వీథిలోకి వెళ్ళిపోయాడు రామారావుగారు. ఇంతలోనే.—

'ఒరేయ్! నానీ!' అంటూ విజయ కేక వేసింది బహుశః తమ్ముణ్ణి శిక్షించ గానికి కాబోలు.

ఐదేళ్ళు నిండీనిండని నానీ తాను న్నమాట తప్పని తెలియక ాబోలు మాట్లాడకుండా గది గడ లోనుండి వరండాలోకి వస్తున్న క్కయ్యదగ్గరకు చేరాడు. తత్క్ష తంగా బాగాఎరుపు కలసిన పసుపు ంగుతో నిగనిగలాడే అతని క్కిళ్లు కుంకుమలా మారిపో యాయి. విజయకు పాఠాలుచెప్పిన అయ్యవారే ఆమె తమ్ముడికి కూడా అయ్యవారవటంవల్ల విజయకు అయ్యవారంటే చాలా గౌరవం. ఇంకా పదిరోజుల కివ్వవలసిన జీతం అప్పుడే అయ్యవారి కిచ్చేసింది విజయ, తన తమ్ముడి తరఫున క్షమాపణ వేడుతూ.

'ఏదో చిన్నపిల్లవాడు; అంటే ఫర్వాలేదులే తల్లీ!' అన్నాడు ఆ ముసలి అయ్యవారు.

'ఇవాల్టికి పాఠం వద్దండి.'

'సరేలే తల్లీ! కుర్రవాడ్ని ఏమీ అనకండి' అంటూ అయ్యవారు వెళ్ళిపోయాడు.

విజయ తన గదిలోకివచ్చి చూచే టప్పటికి నానీ తన ప్రక్కమీద పడుకుని ఉన్నాడు. నానీ చెక్కిళ్లు చూసేసరికి ఆమెకు ఒక్కసారి కళ్లు జిగేలుమన్నాయి. తన చేతి ఐదు వ్రేళ్ళు నానీ చెంపమీద స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఎంతో దీనంగా తమ్ముడ్ని 'నానీ! నానీ! నీకు పేరిస్ బిళ్ళలు పెడ్తాగా, లే' అని బ్రతిమిలాడింది. దగ్గరకు తీసికొని ఎర్రగా కందిన చెంపని ముద్దిడుకొంది.

తమ్ముడు తన దెబ్బకి ఎంత తల్లడిల్లిపోయాడోనని విచారించింది. అక్కడే చాలాసేపు కూర్చున్నది ఏమీతోచక.

'అమ్మాయి, ఓవల్టీను త్రాగటానికి రా' అంటూ తల్లి జానికమ్మగారు గదిలోకి వచ్చింది. విజయ విచారంగా కూర్చొని ఉండటం చూచి 'ఏమిటమ్మా అట్లా ఉన్నావు' అంటూ కూతురు దగ్గరకు వచ్చి తల నిమురుతూ అడిగింది.

'అబ్బ! నానీని పెద్ద దెబ్బ వేశానే అమ్మా,' అయ్యవారితో దుడుకుగా [illegible] డితే' అంటూండగానే ఆమె [illegible] నుకొలకుల్లో నీళ్లు నిలిచాయి.

'ఎందుకమ్మా ఏడుస్తావు? అల్లరి చేస్తే ఒక దెబ్బ వెయ్యాల్సిందే. దొరకొడుకైనా తొడపాశం పెట్టందే చదువురాదన్నారు. ఏం ఫర్వాలేదు దెబ్బతగిలితే...రా, నువ్వు, రా...'

'అమ్మా మరి నానీకో'

'నిద్రలేచి త్రాగుతాడులే.'

'నానీ! ఓవల్టీను త్రాగుదువులే, నాన్నా' అని మళ్ళీ ఒకసారి లేపటానికి ప్రయత్నించింది.

'నిజంగా నిద్రయితేగా అలక



"అక్కా! అక్కా! ఎందుకే పడుకున్నావు?"

పాన్పుమీద ఉన్నాడులే, నీవురా' అంటూ తల్లి కూతుర్ని తీసికొని వెళ్ళింది.

విజయ ఓవల్టీను త్రాగి ఫ్లాస్కులో పోసుకొని మళ్ళీ గదిలోకి వచ్చి కూర్చొంది, తమ్ముడు లేవంగానే ఇవ్వొచ్చు గదా అని. ఏడుగంటలయినా నాసీ ఇంకా లేవలేదు. అలకపాన్పు వదలి గాఢ నిద్రలో ఉన్నాడిప్పుడు. తనూ తమ్ముడూ భోంచేసేవేళ అవటం వల్ల తమ్ముడిదగ్గరకు వచ్చి చూచింది. వళ్లు వేడిగా ఉంది. 'ఇంకేముంది నాసీకి జ్వరం వచ్చింది' అని తల్లిదగ్గరకు పోయి చెప్పింది. తల్లి కూడా వచ్చి చూచింది.

'ఏడ్చిన భారంతో వచ్చిందిలే అమ్మా ఏమీలేదూ' అంది.

'కాదమ్మా, నాసీకి దిష్టితగిలిందేమో, దిష్టి తియ్యి'మంటూ వంట గదిలోకి పోయి మెరపకాయలు, ఉప్పు తెచ్చింది. కూతురి మనస్తత్వానికి తల్లి నవ్వుకుని

'పిచ్చిపిల్లా, ఎందుకమ్మా! అంత గాభరా? జ్వరం పోకేం చేస్తుంది' అంటూ కొడుక్కి, కూతురుకి దిష్టి తీసేసింది. దర్వాన్ చేత బత్తాయిలు తెప్పించి రసం తీసింది. కాని ఆ పి[illegible] తీస్తేగా నిద్ర! ఇంతలో [illegible] రావుగారు వచ్చారు.


'ఎవరికమ్మా రసం తీస్తున్నావ[illegible] అన్నాడు.

'నాసీకి జ్వరం వచ్చిందండి రసం త్రాగమంటే త్రాగటంలేద[illegible] నాన్నగారూ! మీరు కొద్ది[illegible] త్రాగించండి' అంది.

కొడుక్కి మెల్లిగా చెప్పి పూటకి త్రాగించాడు రసం, ఎ[illegible]గయితేనేం.

అప్పటికి అందరూ నిద్రపోన్నారు. విజయకు నిద్రపట్టి[illegible] కాదు. నాసీ ఆరోజు ఓవల్టీ[illegible] త్రాగలేదు. అన్నం తిన్నా

దసరా బొమ్మల కొలువు



—గంధం తు[illegible]యి (12) ఉప్పలూరు.

బొమ్మల కొలువు

తాళ్ళపూడి రంగమ్మ
(వయస్సు - 14 సం॥)

దసరాకి పెడతాము
బొమ్మలా కొలువు!
మాయింట పెడతాము
మామంచి కొలువు!

బాల లంతా వేగ
రా రండి మీరు!
బొమ్మలా కొలువులకు
బహు మతులు గలవు!

చందనపు బొమ్మల్లు
చిన్ని బొమ్మల్లు...

చిలుక బొమ్మలు తెచ్చి
కొలువు పెడతాము!

గౌతము బుద్ధుడూ
గాంధీజి బొమ్మ!
గోఖలే బొమ్మనూ
కొని తెండి మీరు!

అయోధ్య రాముడూ
హనుమంతు బొమ్మ!
ఆ సీతమహాలక్ష్మి
అతివ దొడ్డ బొమ్మ!

అతిశయా సీతమ్మ
మరిది దొడ్డబొమ్మ...
శివ పార్వతీ బొమ్మ
శ్రీసరస్వతి బొమ్మ!

బ్రహ్మదేవుని బొమ్మ
ఘనమైన బొమ్మ......
విష్ణుదేవుని బొమ్మ
వింతైన బొమ్మ!

చంద్ర దేవుని బొమ్మ
చక్కన్ని బొమ్మ

సూర్య దేవుని బొమ్మ
సుందరపు బొమ్మ

అన్ని బొమ్మలు తెచ్చి
అందాల కొలువులో...
ఆనందము గాను పల
మానందమూగాను

పాట లెన్నో పాడి
పద్యాలు చదువుతూ
దీవెనలు పొందాలి
దేవుళ్ళ చేత!

మంగళారతి నిచ్చి
మన మంత గూడి...
మరల వచ్చు దసరా
మరువ కుండాలి!

నా ని

కాచు పైగా జ్వరంకూడా వచ్చింది. ఇదంతా తన మూలానే జరిగింది. తనకి తొమ్మిదేళ్లు వచ్చేవరకు అక్కా అని పిలిచేందుకు ఎవ్వరూ లేరు. 'తనని అక్కా అని ఎవ్వరూ పిలవటంలేదని మారం పెట్టుంటే వాళ్ళమ్మ ఇంట్లో పనివాళ్ళందరితో మా అమ్మాయిని అక్కా అని పిలవమని చెప్పిందట. అందుకనే నిజంగా తనకొక తమ్ముడు తయారయినాక ఎంతో ప్రాణంగా చూచుకుంటూవచ్చింది. నానీని బహుశః ఇంతగా ఎప్పుడూ శిక్షించలేదేమో కూడా. ఏవేవో పిచ్చిగా ఆలోచించుకుంటూ ఇవ్వాళ ఎందుకు ఇలా చేశానా అని ఎంతగానో నొచ్చుకుని అల్లాగే నిద్రపోయింది.

జ్వరం రెండవరోజు తగ్గలేదు. డాక్టరుచూచి ఏదో మందిచ్చాడు. మరి రెండురోజులుకూడా జ్వరం తగ్గలేదు. ఆ రెండుమూడు రోజులు నిద్రకూడా లేకుండా తమ్ముడి ప్రక్కనే కూర్చుండేది. నాల్గవరోజు సాయంత్రం జ్వరం తగ్గింది. ఐదవరోజు పథ్యం పెట్టారు. నానీ కొద్దిగా తిరుగుతున్నాడు కూడా. నానీ తిరుగుతున్నాడన్న సంతోషం మిజమూకు లేకపోయింది. ఎందుకో తనని చూడంగానే ప్రక్కకి వెళ్ళిపోతాడు. తనతో మాట్లాడడు. ఆరోజు సాయంత్రం నిద్దురపోయేవరకు తనతో మాట్లాడ



—చోడవరపు పాప (5), కాకి:

బుట్ట బొమ్మలు — . రామకృష్ణ, మయూరం.



దసరా ప్రశస్తి

తాడిమేటి సుగుణకుమారి (తణుకు)

హిందువుల పండుగలలో దసరా ఒకటి. దీనిని వారు సమిష్టిగాను వ్యక్తిగతముగానుకూడ జరుపుకొందురు. ఆదిశక్తియైనదుర్గ మహిషాసురుని "విజయదశమి"నాడు వధియించి లోకశాంతిని గూర్చెను గాన ఈ పండుగను "విజయదశమి" లేక "దసరా" అందురు. రాక్షసునిబాధలనుండి విముక్తి గలుగుటచే ప్రజలు దేశమంతట ఎంతో ఉత్సాహముతో ఈ పండుగను జరుపుదురు. ముఖ్యముగా మైసూరు సంస్థానములో సమస్తజనులును సమిష్టిగాను, ఎంతో పెద్దఎత్తున ఆడంబరముగా జరుపుదురు. సంస్థానాధీశులు రాజలాంఛనముతో కన్నుల పండుగ అలంకరింపబడిన కరిరాజుల నధిష్ఠించి మేళతాళములతో ఊరేగుదురు. అనంతరము పెక్కు వేడుకలు జరుపుదురు.

మావూరిలో ఈఉత్సవము పెక్కుచోట్ల పలురకములుగా జరుగును. ఏటా మావూరిలో మూడుఏనుగులు ఊరేగింతురు. కోర్టువారు ఒకఏనుగను, తాలూకావారు ఒకఏనుగను, పోలీసువారు ఒకఏనుగను అలంకరించెదరు. ఈ ఉత్సవమును తొమ్మిదిరోజులు ముందుగ ప్రారంభించి "విజయదశమి"నాడు ముగింతురు. ఆఖరిరోజున ఏనుగ ఊరేగింపు జరుపుదురు. తొలిరోజున ఆదిశక్తికి పూజచేసి కత్తికి నిమ్మకాయ గుచ్చి "భేతాళుని" ఊరేగింతురు. ఆఖరిరోజున పల్చని వెదురుతో మామూలు ఏనుగంతఎత్తున ఒక వెదురుఏనుగను మేదరవానిచే తయారుచేయింతురు. దానికి తెల్లని కాగితములు అంటింతురు. రంగురంగుల కాగురేకులతో ముస్తాబు చేయుదురు. దీనితోకనుమట్టుకు ప్రత్యేకశ్రద్ధతో చేయుదురు. గుడ్డతో మొదట లావుగాను రాను రాను సన్నముగాను ఉండునట్లు ఒకసంచిని కుట్టెదరు. దీనినిండా రంపపుపొట్టు కూరి నిజమైన యేనుగుతోకవలె గుండ్రముగా తయారుచేయుదురు. తోకచివర నల్లని మెత్తనికుచ్చు నొకదానిని తగిలించెదరు. ఊరేగునపుడు ఈ తోక ఇటునటు ఊగుచు కరిరాజు వయ్యారమును స్మృతికి దెచ్చుచు చూచుటకు ఎంతో వినోదముగా నుండును. ఏనుగుముఖముపై పెద్ద విష్ణునామమునుదిద్ది నల్లని చిన్నికన్నులను అమర్చుదురు. కొబ్బరికాయలనుకొట్టి "జైభేతాళ" అనుచు రజకులు ఏనుగుపై అలంకరింపబడిన అంబారీలో ప్రతిష్ఠించిన భేతాళుని ఊరేగింతురు. మేళతాళములు, కోయడాన్సులు, శక్తులు, బుట్టబొమ్మలు, కేరింతాలు కొట్టు బాలురు వీరంతా ఊరేగింపులో భేతాళుని పరివారము. సూర్యోదయమువరకు ఊరేగింపు.

ఇక ఊరిలో పలుచోట్ల దేవిపూజలు జరుగును. ఇవి తొమ్మిదిరోజులు చేయుదురు. వీటిని దేవీ నవరాత్రులు అనికూడ అందురు. ఎలిమెంటరీ స్కూలుపిల్లలు, ఉపాధ్యాయులు దసరా పద్యాలు పాడుకుంటూ తల్లిదండ్రులవద్దకుబయలు దేరుదురు. పిల్లలు గిలకలబద్దలను చేతధరించి దేశరక్షణకొరకు తయారుకాబడినసైన్యమువలె వీధుల వెంబడి బారులుతీరి వెళ్ళెదరు. ఈ భావిభారత పౌరులంతా "దసరాకు వస్తిమని విసవిసలు పడవద్దని" తల్లిదండ్రులను వేడుకుంటూ అయ్యగారికి ఐదువరహాలు పిల్లవాళ్ళకు చాలిన పప్పుబెల్లాలు సంపాదించుకొంటూ "జయీ, విజయీభవ, దిగ్విజయీభవ" అంటూ తమ దసరాయాత్రను దిగ్విజయముగా ముగించెదరు. మాది ఆడపిల్లలస్కూలు గావున మేము ఈ తొమ్మిదిరోజులు దేవీపూజలు చేయుదుము. పూజ అయిన తరువాత ప్రతిదినము ఆటలు, పాటలు, నాటకములు మొదలగు వినోదములతో ముగించెదము. నిండు తేజముప్పొంగే ఇటువంటి పండుగలను అమితోత్సాహముతో జరుపుకొనిననేగాని గిలకలను ధరించు నేటి బాలురు దేశరక్షణకై తుపాకులను ధరించగల భావిభారతపౌరులు కాజాలరు. ★

నానీ

లేదని తల్చుకొనేసరికి ఆమెకు నిద్దురపట్టిందికాదు. మరొకరోజు జరిగింది ఆ విధంగా. ఏమీ తోచక పుస్తకం చదువుదామన్నా చదువ బుద్ధికాలేదు. సంగీతం మాష్టారు వస్తే అమ్మతో చెప్పి పంపించింది పాఠం చెప్పించుకోకుండా. ఈ రెండురోజుల్లో నానీ తనదగ్గిరకు ఒకసారికూడా రాలేదు. తరువాతరోజు ప్రొద్దున నిద్రలేచేసరికి కొద్దిగా ప్రొద్దెక్కింది. తలకాయ నొప్పి విపరీతంగా ఉంది. ధర్మామీటరుతో టెంపరేచరు చూసుకుంటూండగా

తల్లి వచ్చింది. కూతుర్ని నిద్రలేపటానికి కాబోలు.

'ఏమిటమ్మా! జ్వరంగా ఉందా?' అంటూ కూతురి నుదురుమీద చెయ్యివేసి చూచింది.

'పిచ్చి తల్లి జ్వరం తగిలింది. నాల్గురోజులు వాడితో ఒకటే సతమతమయితివి. నిద్రపో' అని చెప్పి ఆమె పోయి వేడినీళ్ళు, పళ్ళపొడి తెచ్చి కూతురికి ముఖం కడిగి కాఫీ ఇచ్చి పడుకోబెట్టి వెళ్ళింది. జ్వరం ఆరోజు తగ్గలేదు. రెండవరోజు కూడా తగ్గలేదు. మనస్సులో నానీ తనతో మాట్లాడటల్లేదని దుఃఖము ఎక్కువౌతోంది. రెండవరోజు సాయంత్రం తల్లితో చెప్పింది.

'అమ్మా నానీ నాతో మాట్లాడటంలేదు' అంటూ ఒక్కసారి బావురుమంది.

'ఏడవకూడదమ్మా ఎందుకు మాట్లాడడు. చిన్నపిల్లవాడు. వాడిదేమిటి'

'కాదమ్మా నేను మొన్న దెబ్బ వేశానని నామీద కోపం వచ్చింది. వాడు మాట్లాడకపోతే నాకేం తోచటంలేదే' అంటూ ఇంకా ఏమిటో ఏమిటో చెప్పింది.

కూతురికి జ్వరం ఎందుకు వచ్చిందీ తల్లికి అర్థమైంది. కొడుక్కి చెప్పిచూచింది. భర్తతో చెప్పింది. ససేమిరా అని కొడుకు విజయ ఉన్నవైపుకూడా వెళ్ళటల్లేదు. ఆమెకు ఏమీ తోచిందికాదు. జ్వరం అప్పుడే నాల్గురోజులయింది వచ్చి. ఆ రోజు సాయంత్రం వంటగదిలో తల్లి దిగాలుగా కూర్చొని ఉంది. కూతురి

దశరథ రాముని మించిన రాముడు

బి. వెంకటరమణారెడ్డి (బద్వేలు)

పై శీర్షిక చూచి ఈ అభినవరాముడెవరా అని మీకు తహతహ కలుగవచ్చును. తుదివరకూ ఓపికతో చదవండి. ఈయన మద్రాసులో అణ్ణాపిళ్ళె వీధి అను వీధిలోని నూట అరువదిమూడు నెంబరుగల గృహంలో జన్మించినాడు. జన్మించినపుడు వీరియందు వివిధములగు గొప్పగుణములు అగుపించినవి కావు. మనలాగే పెరిగి పెద్దవాడయ్యాడు. కాని, ఆయనకు యౌవనదశలోనే దేశముపై అభిమానము పుట్టుట మొదలుపెట్టినది. తన పందొమ్మిదవఏడువరకు మద్రాసులోనే చదువుతూ శానిటరీ ఇంజనీరింగులో ఉత్తీర్ణులైనాడు. దీనిలో డిప్లమా పొందినపిదప జి. ఐ. పి. రైల్వేలో నెలకు రెండువందల ఏభై రూపాయలు జీతము పుచ్చుకొనుచు ఇంజనీరుగా పనిచేసినారు. మనదేశంలో గాంధీగారి నాయకత్వమున జరుగుచుండిన అసహాయోద్యమములోచేరి తన ఉద్యోగమునకు రాజీనామా ఇచ్చివేశాడు. వీరు తల్లిదండ్రులను, సోదరులను వదలిపెట్టి కట్టుబట్టలతో సబర్మతీఆశ్రమమునకు వెళ్ళిపోయి, గాంధీగారి పలుకులు వేదవాక్కులుగా నమ్మి కొన్ని సంవత్సరములు గాంధీజీ అనుచరులలో ముఖ్యుడుగా గడపినారు. వీరు మన నేటి నాయకులవలెగాక నిరాడంబరజీవులై గడిపినారు.

ఈయన స్వాతంత్ర్యసమరములో చాల మార్లు కారాగారమునకు వెళ్ళిరి. పందొమ్మిదివందల ముప్పదిఎనిమిదిలో వ్యక్తిసత్యాగ్రహములో పాల్గొనిరి. నెల్లూరునందు రాట్నప్రచారం జోరుగా జరిపించిరి.

ఈ మహాపురుషుడు ఎండనక, వానయనక హరిజనులకు కావించిన సేవ అమోఘము. వీరు హరిజనులకు దేవాలయప్రవేశమిప్పించవలెనని చేయని ప్రయత్నములే లేవు.

ఇన్ని ఘనకార్యములు సల్పుచుండినను ఆయనపేరు గొప్పగా ఎవరికీ తెలిసినది కాదు. కాని ఆంధ్రరాష్ట్రోద్యమంలో ఆయన అఖండకీర్తి సంపాదించిరి.

మద్రాసు ప్రభుత్వముక్రింద ఆంధ్రులకు



—కె. ఘంటేశ్వర శర్మ (14), తెనాలి.

జరుగు అన్యాయములజూచి సహింపలేక, ఎపుడో రావలసిన ఆంధ్రరాష్ట్రము ఈనాటికి రాకపోవుటచే ఆంధ్రనాయకులు కొందరు మాకు రాష్ట్రమియ్యవలెనని ఆందోళన చేయసాగిరి. కాని, ఏమీ ఫలము [illegible]డు. అంత మన కథానాయకుడు [illegible] కార్యమని పందొమ్మిదివందల ఏ[illegible]వ సంవత్సరము, పందొమ్మిదవ తేదీన మదరాసులో ఆ మరణప్రాయోపవేశము ప్రారంభించి ఏబదిఎనిమిదిరోజులు సలిపిరి. కొద్దిదినములు వీరి ప్రాయోపవేశము గూర్చి కేంద్రప్రభుత్వమువారు నిర్లక్ష్యము చేసిరి. కాని పరిస్థితులు దినదినమునకు విషమింపసాగెను. అప్పుడు కేంద్రప్రభుత్వమునకు కొంత చలనము కలిగెను.

ఇమ్మహాపురుషుడు తను సాధింప దలచకొన్న కార్యము ఫలింపకమును పే డిశె[illegible] బరు పదిహేనవతేదీన రాత్రి పదకొండు గంటల ఇరువదిమూడునిమిషములకు పరమపదమొందెను. వీరి మరణానంతరము ఆంధ్ర దేశమున అల్లరులురేగి ప్రతిపట్టణమున తిరుగుబాట్లు బయలుదేరినవి. తుదకు ఎట్లయిననేమి ఆంధ్రులకోరిక ఫలించి మదరాసులేని ఆంధ్రరాష్ట్రం వచ్చినది.

బాలలూ! ఇంతకూ మహాపురుషుడు మన కథానాయకుడు ఎవరో చెప్పుకోండి అబ్బే! ఆపేరు తెలియనివారు ఆంధ్రులుకారు.

నే చెపుదునా? వీరు...మన.... నెల్లూరు వాస్తవ్యులు శ్రీ పొట్టి శ్రీరాములుగారు!

దసరా పాట

శ్రీ వినాయక రాజశేఖర తనూజ
భావజాంతక కోటిభాను సమతేజ
పల్లవారుణ పాణి పరమ కల్యాణి
వల్లకీ మృదుపాణి వర నీలవేణి
సమ్మతిగ మిముదలతు సద్గుణ కదంబ
మమ్ము ధన్యులజేయు మా శారదాంబ

అంజనీ గర్భమం దమర జన్మించి
రంజిల్ల కాకుత్స్థరాముని భజించి
లంకలోపల జొచ్చి లంకిణిని ద్రుంచి
పంకజాక్షీ వార్తపతికి నెరిగించి
సంకటము బాపిన స్వామి హనుమంత
జయవిజయీ భవ దిగ్విజయీ భవ!

సీతమ్మతోటలో చిరుమల్లె చెట్టు
కొమ్మ కదలాకుండ కొయ్యండి పూలు
కోసిన పూలన్ని రాసిపొయ్యండి
ఆపూలు యీపూలు దండగుచ్చండి
ఆదండ పట్టుకొని సీత కివ్వండి
'సీతమ్మ సీతమ్మ తలుపుతియ్యమ్మ'
'నీపేరు చెప్తేను తలుపుతీస్తాను'
'నాపేరు హనుమంతు నలినాయతాక్షి'
జయవిజయీ భవ దిగ్విజయీ భవ!

సేకరణ: దాసరి వెంకటకృష్ణయ్య

నానీ

జ్వరం తగ్గే ఉపాయం తోచక కళ్లు చెమ్మగిలినయ్ కూడా.

'అమ్మా అమ్మా అన్నం పెడ్తావా' అంటూ వచ్చాడు నానీ లోపలికి.

....

'అమ్మా ఎందుకే ఏడుస్తావు' అంటూ తల్లి వడిలో కూర్చున్నాడు.

'నేను చచ్చిపోతాను' అంది.

'అమ్మా! నువ్వు చచ్చిపోతే ఎల్లాగే మరి' అన్నాడు బిక్క మొఖం పెట్టి.

'నేను చెప్పిన మాట వింటున్నావా ఏమన్నానా.'

'ఏం మాట వినలేదే అమ్మా! నువ్వు చెప్పిన మాట వింటే చచ్చిపోకుండా ఉంటావా? ఏమే అమ్మా చెప్పవే' ఎంతో దీనంగా అడిగాడు.

'చచ్చిపోను కాని మరి నేను చెప్పినట్లు చేస్తావా?'

'ఏం చెయ్యమంటావు?'

'అక్కయ్య దగ్గరకు పోయి ఏం కావాలో కనుక్కురా'

'నేను పోను.'

'అయితే నేను చచ్చిపోనా?'

ఒకక్షణం తల్లివైపు చూచాడు.

'అమ్మా వద్దే! ఇదిగో వెళ్లొస్తానే' అంటూ గాభరాగా విజయ గదిలోకి వెళ్ళాడు.

'అక్కా అక్కా ఎందుకే పడుకున్నావు?'

'అమ్మా మంచినీళ్ళు' అన్నది విజయ కళ్ళు విప్పకుండా.

మంచినీళ్లు తెచ్చి 'ఇవిగోనే అక్కా మంచినీళ్ళు' అన్నాడు ఆదుర్దాగా. విజయ కళ్లు తెరచి చూచింది. తెలియనంత సంతోషంతో 'నానీ' అంటూ తమ్ముణ్ణి కౌగిలించుకొని ముద్దుకొంది.

నానీ తెచ్చిన మంచినీళ్ళన్నీ ఒక్క గుటకలో త్రాగేసింది.

'అక్కా అక్కా ఎందుకే పడుకున్నావు? జ్వరం వచ్చిందా?'

'లేదు నానీ, జ్వరం లేదు. నువ్వు మం[illegible] ఇస్తావో ఇయ్యవోనని పడుకు[illegible]... నామీద కోపం వచ్చిందా నానీ. నీకు?'

'లేదక్కా. కోపం రాలేదు.'

'మా నాన్న గదూ! ఎంత మంచి వాడవురా నువ్వు' అంటూ ఎంతో సంతోషపడింది, ప్రక్కనే టేబిల్ మీదున్న బిళ్ళలూ, బిస్కట్లూ ఒకటేమిటి కావల్సినన్ని పెట్టింది.

నానీ ఇచ్చిన మంచినీళ్లు త్రాగటమేమిటి జ్వరం తగ్గటమేమిటి, అన్నీ ఒకేరోజు జరిగాయి. రెండవరోజు పథ్యం పెట్టారు. ఐదారు రోజుల్నించి జ్వరపడ్డ సంగతికూడా గుర్తు



పరీక్ష చదువు —కె. పరిమళ (12) తేలప్రోలు.

లేదా అన్నట్లుంది ఆరోజు విజయ సంతోషం.

మళ్ళీ మామూలుగా రోజులు గడుస్తున్నాయి. ఇక విజయ ఎప్పుడూ తమ్ముణ్ణి శిక్షించలేదు సరిగదా నాన్నీ ఎప్పుడూ శిక్షించబడాల్సినంత తప్పుకూడా చేయలేదు. కొంతకాలం మళ్ళీ గడచిపోయింది.

విజయకు పెళ్ళిసంబంధం కుదిరింది. పెళ్ళికొడుకు 'లా'ప్యాసయినాడు. ఆస్తిపరుడు. పెద్దకట్నాలు, కానుకలు, లాంఛనాలూ అన్నిటికీ ఒప్పుకొని రామారావుగారు పెళ్ళి ముహూర్తం పదిరోజులకల్లా నిశ్చయించారు. పెళ్ళిపనుల్లో ఆ పది రోజులు గడిచిపోయాయి. పెద్దపెద్ద పందిళ్లు వేశారు. తోరణాలు, పసుపులు, కుంకుమలు ఒకటేమిటి, చాలా చాలా చేశారు.

విడిదిలో ఆరోజు స్నాతకం.

నానీ

బావమరది గనుక నానీ వెళ్లాల్సి వచ్చింది. స్నాతకంలో పెళ్లికొడుకు కాశీకి వెళ్ళబోయే ఘట్టంవరకు వచ్చింది. నానీపోర్షను కూడా వచ్చిందన్నమాట.

'నానీ! బావగారి కాళ్లు కడిగి, కాశీ వెళ్ళవద్దు బావగారూ! మా అక్కయ్య నిచ్చి పెళ్ళిచేస్తాం అని చెప్పరా' అని వాళ్ల పెద్దనాన్నగారు చెప్పారు.

'పెద్దనాన్నగారూ! ఆయన కాశీ వెళ్తుంటే పెళ్లిచేస్తాం అంటం ఎందుకు, పోనివ్వరాదూ' అన్నాడు నానీ. అక్కడ ఉన్న చిన్న పెద్ద అంతాఒక టేనవ్వు. ఎట్లాగయితేనేం తతంగం అంతా అయిపోయింది.

పెళ్లి గొప్పగా చేశారు. మూడు నిద్దర్లనీ, ఆరు నిద్దర్లనీ మొత్తంమీద కొన్నాళ్లు కులాసాగాగడిపేడు కానీ అయ్యవారి బాధ వదిలించుకొని.

మరి ఆర్నెల్లకల్లా విజయని కాపురానికి తీసికొని వెళ్లటానికి ఆమె భర్త వచ్చాడు. ఆ రెండవ రోజు సాయంత్రం వెళ్తుంది విజయ.

'అక్కా! అక్కా! నన్నూ కూడా తీసికెళ్తావా కాపరానికి' అంటూ గదిలోకి వచ్చాడు నానీ. బావమరది మాటలకు బావగారు నవ్వుతూ అన్నాడు భార్యవైపు చూచి: 'విజయా! నీవు వస్తావా కాపరానికి, లేకపోతే మీ తమ్ముణ్ణి తీసుకుపొమ్మంటావా?' అని.

ఆమె మెల్లిగా నవ్వింది తమ్ముణ్ణి దగ్గరకు తీసుకుంటూ. తమ్ముడు ఈ ప్రశ్న వేస్తాడని ఆమె కెప్పుడో తెలుసుకొని సమాధానం తెలియదు. అమ్మ నడిగింది ఆ రాత్రి. ఆమె కళ్ళనీళ్ల పర్యంతం అయింది. 'వాడు మాదగ్గిర లేకపోతే మేమెట్లా ఉంటామమ్మా' అని. ఎల్లాగయితేనేం నానీ అక్కతో వెళ్ళలేదు. మొదట్లో ఇద్దరికీ దిగులుగా ఉన్నా తరువాత అలవాటైపోయింది.

మూడేళ్లు గడిచాయి. నానీ బాగా చదువుకుంటున్నాడు. అప్పుడప్పుడు వాళ్ల అక్కయ్యగారి వూరు వెళ్లేవాడు. పండగలకు అక్కయ్య, బావాకూడా అప్పుడప్పుడూ వస్తూండేవాళ్లు.

ఆసారి విజయను పురుడు పోసుకునేందుకు పుట్టింటికి తీసికొని వచ్చారు. వచ్చీరాంగానే అడిగాడు ఆమెను: 'అక్కా అక్కా ఈసారి ఎన్నాళ్ళుంటావు' అని.

'చాలారోజులుంటా నానీ' అంటూ చెప్పింది, తమ్ముడికి తను తీసికొనివచ్చిన ప్రెజెంట్సు అన్నీ ఇస్తూ. తమ్ముడ్ని ఆవిడ గౌరవించటం, నానీ అక్కగార్ని గౌరవించటం అయిం తరువాత ఏవో పిచ్చాపాటి మాట్లాడుకున్నారు. ఆరోజు మాష్టారికి సెలవిచ్చాడు కూడా. ఒకనెల గడచింది. విజయకు కూతురు పుట్టింది. పురుడు వెళ్ళిపోయింది. ఆరోజు భారసాల. ఇల్లంతా చుట్టాలు. తోరణాలు, పసుపులు, కుంకుమలు ఒకటేమిటి. మనుమరాలికి బంగారపు గొలుసు, మురుగులు చేయించారు రామారావుగారు. ఉంగరం రాళ్లమురుగులు చేయించారు విజయ మామగారు.

భోజనాలయ్యాయి. అంతా చావిట్లో కూర్చున్నారు ఏవో కబుర్లు చెప్పుకుంటూ.

'అక్కా! నాకు పంచె కట్టవే' అంటూ తండ్రి వుత్తరీయం తీసుకొనివచ్చాడు విజయదగ్గరకు నానీ.

'ఎందుకురా' అని అడిగింది పంచె కడుతూ.

'బావగార్ని వెక్కిరించటానికి' అంటూ కొయ్యచెప్పులు గొడుగు వేసుకొని రంగస్థలంలోకి వచ్చాడు.

'ఏం బాబూ! ఎక్కడికి ప్రయాణం' అన్నారు విజయమామగారు.

'కాశీ వెళ్తున్నానండీ' అన్నాడు నానీ.

'కాశీ వెళ్లద్దు బావగారూ! మా అమ్మాయి నిచ్చి పెళ్లిచేస్తాం' అన్నాడు చొరవగా అల్లుడు. అక్కడ ఉన్నవారంతా నవ్వారు.

పెళ్లి అనంగానే ఆసిగ్గు ఎక్కడనించి వచ్చిందో ఏమిటో గొడుగు చెప్పులూ వదలి అక్కయ్యదగ్గరకు ఒక్క పరుగులో పోయాడు. సంభాషణ వింటున్న విజయ తమ్ముణ్ణి దగ్గరకు తీసికొని

'ఇంత చిన్నవాడవైనా ఎంత పెద్ద వాగ్దానం చేసుకున్నావురా నానీ!' అంటూ ... మగా ముద్దిడుకొంది. అందరూ నవ్వారు. ఏమీ తెలియని పాప నవ్వింది. అక్క నవ్వింది. మన నానీ నవ్వాడు. మరి మీరో?

★



వరలక్ష్మీవ్రతం కోసం

— (19)



హారతి —జి. తులసి (15), బొంబాయి.

లాలిపాట

అనిసెట్టి సుబ్బారావు

ఓ ముద్దుచిలుకా !
వరాల మొలకా !
రావోయి పాపా !
నాకంటి పాపా !

ఆశలోన కలలోన నా ఆశ నీవే
మనసులో తపసులో కోరు వరమీవే
నాకలల తోటలో విరిసినావోయీ
నాపాలి దైవమై వెలసినావోయీ !

చల్లగా బ్రతుకంత విలసిల్లవోయీ
శాంతిగా సుఖముగా వర్థిల్లవోయీ
కలకాలమూ అమ్మ కౌగిటే మనవోయి
అమ్మ ఒడిలోదాగి హాయి గనవోయీ !

మా ఇంటి దీపమా ! మాపుణ్య ఫలమా !
రావోయి పాపా ! నాకంటి పాపా !

నా ప్రేమ కలబోసి పాలు తాగించనా
అమృతానురాగాల ఓలలాడించనా !

తొలకరించే చలువపన్నీటి జలకాలు
చిగురించు లతల కెంపులె [illegible]కాలు
గాలి పుక్కిటదాగు కమ్మని [illegible]ధాల
పసిడి నీ రెండలే నీకు హారతులు !

నీ కుదురు ముద్దాడి నిదురింపజేయనా
నా ఒడిని తూగు టుయ్యాలగా చేయనా
కలగాంచి నీ వెంతో కిలకిలా నవ్వినా
పులకించి తనువంత నే పొంగి పోవనా !

ఆ చందమామయే నీ చెలిమిగోరు
అద్దాన దిగివచ్చి నీ చెంత జేరు
అతని రూపముకన్న నీ అందమే మిన్న
అమ్మ చెప్పినమాట అనృతమ్ము కాదన్న !
ఓనమాలే వ్రాసి ఒరవళ్లు దిద్దుకో
పదిమందిలో మంచి పేరుతో నడుచుకో
నీవు పెరిగేయింట పచ్చతోరణమే
నీ జీవితమ్మంత నిత్యకళ్యాణమే !

దసరా పండుగ

ఆ రోజు నుంచి నవరాత్రారంభము—

ఎదురింటి సుగుణ, లీలా చక్కగా ముస్తాబై కుంకుమభరిణె పుచ్చుకొని పేరంటానికి బయలుదేరారు.

"ఏమే, ఇంత ప్రొద్దువుండగానే పిలవడానికి బయలుదేరావేం?" అని వాకిట్లో అడుగు పెడుతున్న సుగుణను చూచి ఫ్రెండ్ సత్యవతి పలుకరించింది.

భాన్స్లే ప్రమీల

ఫ్రెండ్‌కు, కుంకుమ ఇస్తూ, "ఈ వీధి చివరవరకు పిలిచి రావాలా? కొత్త బొమ్మలకొలువు సర్దేసనుంది," అని సుగుణ మాట పూర్తిచేయకముందే సత్యం అందుకొని "పదిరోజులు పదిరకాలు పెడ్తావా? మొలక వేశావా? పోయినయేడు గార్డెను చాలా బాగా వుండిందే? ఈసారీ అలానే మొలక వెయ్యి" అంటూ గుక్క త్రిప్పుకోకుండా ప్రశ్నలు వేసింది.

అక్కను కాస్త వుషారెక్కుద్దామని కాబోలు లీల పద్మములవంటి కండ్లు త్రిప్పుతూ "ఈసారికి కొత్త బొమ్మలు మద్రాస్ నుంచి చాలా తెప్పించాము."

"అక్కయ్య చాలా బాగా ఫేషనుగా పెడుతుంది" అని పొగడింది సుగుణను.

ఈ సంభాషణంతా వింటూవున్న సత్యం చిన్నారి చెల్లి లలిత ఏమనుకొందో? ఏమో, కూర్చున్నదల్లా చటుక్కున లేచి చరచరా వచ్చి,

"మలి మా అన్నయ్య మదలాసునుంచి వచ్చేతపుడు నాకు మంచి మంచి బొమ్మలు తెత్తానన్నాడే" అని కండ్లు త్రిప్పుతూ చేతులు తిప్పుతూ విజయగర్వముతో తన గొప్పదనాన్ని ముద్దు మాటలతో తెలియచేసింది.



"నీళ్ళంల ప్రెళ్ళంలు, పాల బుగ్గలా"
(—శ్రీ. శ్రీ.)

—మా. గోఖలే (మద్రాసు)

దసరా పాపలు

"అప్పుసే, అన్నయ్య మద్రాసు నుంచి ఈ దినమో రేపో వస్తాడు. బొమ్మలు కూడా పట్టుకొస్తా నన్నాడు" అని సత్యం మాట కలిపింది. 'మనకంటే ఇంక ఎవ్వరికి ఎక్కువ బొమ్మలు వుండవులే?' అనుకొని అసూయతో నిండిన హృదయముతో,

"తప్పకుండా రావే. సత్యం," అని పైకి మాటమాత్రం చెప్పి నల్లబడిన ముఖాలతో గడప దాటారు అక్కా చెల్లెం డ్రిద్దరు.

తరువాత మా యింటికి వచ్చి అమ్మకు కుంకుమ యిస్తూ.

"కుమారి ఏదత్తా? బొమ్మల కొలువు పెట్టాము, కుమారినికూడా రమ్మనండీ..." అని పోతూ తుండగా—

"ఏమే, మీరుకూడా దసరా బొమ్మలకు మల్లే కూర్చోరాదూ? పోయిన సంవత్సరము ప్రక్కింటి పిల్లలు ఎంత ముచ్చటగా కనుపించారో, మీరుకూడా చూశారు కదూ?" అంది మా అమ్మ. అక్కా చెల్లెండ్లిద్దరూ ఆగి ఏమీ మాటాడకుండా ముసిముసి నవ్వులు నవ్వుకుని ఇల్లు దాటిపోయారు.


"అత్తా! ఏమిటమ్మా దసరా బొమ్మల్లా ఎవరు కూర్చున్నారు? చెప్పండమ్మా?" అని కొత్తగా కాపరానికి వచ్చిన మా వదినమ్మ ప్రశ్న వేసీ వేయకముందే

"నాకు చాలా పనుంది" అని మెల్లిగా వంటయింట్లోకి మాయమైంది అమ్మ. అన్నయ్యా నేను కేరమ్‌బోర్డు ఆడుతుండగా వదినమ్మ ఎఱ్ఱబడిన ముఖముతో మా దగ్గర కొచ్చి "ఆట కట్టిపెట్టి నా కొక సంగతి తెలపండి" అని అసలు విషయము కాస్తా బయట పెట్టింది వదిన.

"ఇప్పుడు పనులున్నాయి. రాత్రి పడుకోబోయేముందు ఆ కథ తెలియపరుస్తాలే," అని అన్నానో లేదో, వదిన ముఖం కందగడ్డలా చేసుకొని "అయితే కుమారీ! ఇంకెప్పుడూ నీతో మాట్లాడను" అంటూ మేడ[illegible] దిగబోయింది.

అన్నయ్యకు జాలిపుట్టి .. కాబోలు పాపం, "చెబుతుంది రావే?" అని పిలిచి "కుమారీ! కాస్త చెప్పమ్మా! మీ వదిన ఎటువంటిదంటే, పట్టుపట్టిందా, శత విధాల పీడిస్తుంది" అని నవ్వుతూ జారుకున్నాడు బయటికి అన్నయ్య.

నామీద వదినెకు అనురాగం ఎక్కువ, వదినెమీద నాకు మమకారం ఎక్కువ, అటువంటి వదిన



— కె. లక్ష్మి సరసాదేవి (8), ఏలూరు.

ఆడబిడ్డలము మాట్లాడకుండా ఎలా వుండగలమో మీరే చెప్పండి. అందుచేత మూతి ముడుచుకొని కూర్చున్న వదినమ్మను చిరునవ్వుతో పలుకరించి "నా గడ్డము పట్టుకొని ఇంకోమారు బ్రతిమాలు చెప్తాను" అన్నాను.

"ఆడబిడ్డ ఎంత గడుసుదమ్మా" అని గడ్డము పట్టుకొని "చెప్పవమ్మా" అని చిరునవ్వుతో బ్రతిమాలింది.

"ఇంక చెప్పకుంటే నాతో పోరు పెడతావుగా అని ఒక ఎత్తిపొడుపు మాట పలికి" ఈవిధంగా చెప్పనారంభించాను...

"ఆనాడు మహర్నవమి. ప్రక్కింటి మేజస్ట్రీటుగారమ్మాయిలు దేవకి, శారద, రమణి, ముగ్గురు ముచ్చటగా ముస్తాబై పెందరాడే పేరంటము పిలిచిపోయారు.

నేగిరం పనులన్నీ చక్కపెట్టుకొని అమ్మా నేను పేరంటానికి బయలుదేరాము. అన్ని యిండ్లలో త్వరగా చెముల్చుకొని వస్తూ వున్నపుడు "అమ్మా, మన మెప్పుడే బొమ్మలకొలువు పెట్టేది?" అని పలుకరించాను.

"వచ్చే ఏడాది మీ క్రొత్త వదినవస్తే బొమ్మలకొలువు చక్కగా పెడదాము" అన్నది అమ్మ.

అయితే వదినమ్మ మంచిదో చెడ్డదో? నా మాటవిని బొమ్మలు పెడుతుందో లేదో? వదినమ్మను ఎటువంటి మాటలు మంచి చేసుకోవాలో?

"ఒకవేళ మంచి వదినమ్మ అయితే నా కోరిక ప్రకారము బొమ్మలు పెడితే ఆ వదినతోటాటు ఎంతో ఆనందంగా గడపాలో ప్రేమించుకుంటూ ప్రక్కింటి వారికన్నా పిలుపు కూడా నాకు చెప్పకుండా ఇంటికివచ్చి చేరాను.

ఏవో మహారాజ్యాన్ని సాధించి

దసరా పాపలు

దానివలె ఆలోచించుకుంటూవుంటే అమ్మ వచ్చి, "ఏమే, మాణిక్యమ్మ పిలుస్తుంటే చెవిన వేసుకోకుండానే వచ్చావేం?" అని నా వీపుమీద తట్టింది.

అమ్మ, బావ్మ్మ, నేను ప్రక్కింటి కెళ్ళి బొమ్మలకొలువు తట్టు చూచానో లేదో, పై అంతస్తులో



క్రొత్తగాపెట్టిన బొమ్మలనుండి నా దృష్టి మరల్చుకోలేక పోయానంటే నమ్మండి. ఆ బొమ్మలు దేవ కన్యల్లా కనబడ్డాయి.

"ఏమే కుమారీ! పాట పాడవే" అంటూ మాణిక్యమ్మ పలుకరించగా దృష్టి మరల్చుకొని కష్టముమీద పాట పాడగలిగేను.

పేరంటానికి వచ్చిన ఆడపిల్ల లంతా క్రొత్తగాపెట్టిన బొమ్మలను చూచి గుసగుసలు మొదలు పెట్టారు.

అంతా వెళ్ళేసమయంలో మా బామ్మ బొమ్మల కొలువు పరిశీలించి పై అంతస్తులో వున్న బొమ్మలను చూచి "ఎప్పుడు కొన్నారమ్మా ఈబొమ్మలు? చాలా ముచ్చటగావున్నాయి." అని అంది. వెంటనేఆబొమ్మలు మూడూ ఫక్కున నవ్వాయి. అంతే, బామ్మ సంభ్ర మాశ్చర్యాలతో నివ్వెరపోయింది.

అక్కడ వున్న అమ్మలక్క లంతా ఆశ్చర్యముతో నవ్వ సాగారు.


తరువాత జరిగినదంతా యింటి ఆవిడ చెప్పింది:

బొమ్మలు కొనమని పిల్లలు ఆమెను లేపుకతినేవారట. ఒకరోజు ఆవిడకు విసుగెత్తి "మీ నాన్న నడిగి తెప్పించుకోండి. నన్నడగ కండి" అని కోప్పడిందట.

ఆదినమే వాళ్ళ నాన్ననడిగారు. వాండ్లను ఏడిపించడము యిష్టము లేక ఆవిడను పిలిచి ఈ విషయము చెప్పి ఆ పిల్లలను సముదాయించి అప్పటికి ఏడుపు మానిపించారు.

తరువాత భర్తచెప్పిన ప్రకారము ఆవిడ వేషాలువేసి కూర్చో పెట్టారట.

అంతా విన్న అమ్మలక్క లంతా ముక్కుమీద వేలేసుకుని



గారడీ: —తాళ్ళపూడి తమ్మన్న (13), పార్వతీపురం.

ఆశ్చర్యముతో వెళ్ళిపోయారు.

ఆ పిల్లలు ముగ్గుర్నీ దింపి బామ్మకు నమస్కారము చేయమంది. ఆవిడ "ముగ్గురూ మూడు నక్షత్రాల్లా నమస్కారాలు చేస్తుంటే "దసరా పాపలకు శీఘ్రం కల్యాణమస్తూ" అని దీవించింది బామ్మ.

ఆ పండుగకు తగినట్లు వారి పేర్లుకూడా సరిపోయినందుకు అందరు సంతోషపడ్డారు. వాళ్లు ఆ తరవాత ట్రాన్స్‌ఫర్ అయ్యారే. కాని దసరా పాపలపేరు-ట్రాన్స్‌ఫర్ కాలేదు. అసలు మేమెవ్వరం మరచేపోలేదు.

"నరే మంచి కథ చెప్పావు, నీకో బహుమతి ఇస్తాను" అని ఏదో జాబు వ్రాసి జవానుకిచ్చి తన అమ్మగారి వూరికి పంపించింది వదినమ్మ.

ఇంతలో అమ్మ పిలిచినందువల్ల అంతటితో మా సంభాషణ ఆగిపోయింది.

మర్నాడు "కుమారీ! లేవమ్మా" అంటూ వదినమ్మ తట్టి లేపేవరకు నాకు మెలకువ రాలేదు. నిద్రలేచి నిత్యకృత్యాలన్నీ తీర్చుకొని హాల్లోకిపోయి చూద్దునుగదా, అప్సరసలవంటి బొమ్మలు, మంచివి, చక్కటివి, ముచ్చటగొలిపే ముద్దుబొమ్మలు కనిపించాయి. ఎగిరి గంతేశాను.


తరువాత వదినమ్మను అడుగుతే చెప్పింది.

రాత్రి బొమ్మలక[illegible]తో సహా జవాను వచ్చేడట. [illegible] కాస్త ఆశ్చర్యము కలిగించాలని వదినమ్మ పట్టుబట్టి నిద్ర ఆపుకొని రాత్రికి రాత్రే బొమ్మలన్నీ అమర్చిందట. నామీద వదినమ్మకు ఎంత అనురాగమో చూశారా?

"దసరా పాపలకథ చదివిన తమ్ముళ్ళు, చెల్లెళ్లు ఈకథ మీ మీ వదినమ్మలకు చెప్పి నాలాగే బొమ్మలు సంపాదించుకోండి. ★



వయ్యారిభామ —యం. ఫణిభూషణరావు, విజయవాడ.



—బి. గీత (4), బెంగుళూరు.

తనదాకా వస్తేనేకాని

వసంతకు మొదటి నుంచీ పిల్లలను గారాబం చెయ్యడమంటే అసహ్యం. వాళ్లది అంత వున్న సంసారం కాదు. కాని అంత లేనిది కాదు. కుచేలమ్మ గారికి సుబ్బారావు గారికి వసంతే ప్రథమ సంతానం. అయినా కూడా వసంత తన తరువాత పిల్లలను గారాబం చేసేది కాదు. అసలు దగ్గరకే రానిచ్చేది గాదు. కాని వాళ్ల నాయనమ్మ మహాలక్ష్మమ్మ గారు మాత్రం "ఇల్లా అయితే ఇంకనువ్వు ఏం సంసారం చేస్తావే" అని

రాళ్లబండి సావిత్రి (14 సం॥)

హైద్రాబాద్


చెప్పుతూ వుండేది. ఆ మాటలంటూంటే వసంత ధుమ ధుమలాడుతూ అక్కడ నుండి వెళ్లిపోయేది. ఈ కాలపు పిల్లలందరి మల్లేనే వసంతకు చదువుకోవాలని వుండేది. ఆమె ఎం. బి. బి. ఎస్. చదవాలని కలలు కనేది. నెమ్మది నెమ్మదిగా వసంత 16 ఏండ్లకు స్కూల్ ఫైనల్ పాసయింది. దాంతో అంతకు ముందునించే సణుగుతున్న మహాలక్ష్మమ్మ గారు ఒకనాడు అన్నాల ముందర సుబ్బారావు గారితో "ఏంరా అబ్బాయ్! ఇంక దీనికి పెండ్లి చేయ దలుచుకోలేదా!" అని గట్టిగా అడిగారు. "చేద్దాం. తొందరేమమ్మా. చేద్దాంలే" అని చెయ్యి కడుక్కోడానికి వెళ్లి పోయారు. ఈవిడలో లోపల గొణుగుడు మొదలు పెట్టింది.

వసంత కాలేజీలో చేరింది. అయినా సుబ్బారావు గారు పెళ్లి సంబంధాలు చూస్తూనే వున్నారు.

వాళ్లింట్లో వసంత తర్వాత ఒక తమ్ముడు, ఒక చెల్లెలు వున్నారు. వాళ్ల నాయనమ్మ మహాలక్ష్మమ్మ గారు వాళ్లను తెగ గారాబం చేసేది. ఇది వసంతకు గిట్టేది కాదు. దాని వలన పిల్లలు పాడవు తారని, వాళ్లను అల్లా పెంచ కూడదని ఆమెఅభిప్రాయం. దానికి తోడు చదివిన చదువు మరింత దోహద మిచ్చింది. మహాలక్ష్మమ్మ గారు పిల్లలు ఏం



వాళ్లు కావాలన్నది నే కాదన లేను



[illegible] —బెహరా జయరాణి (14), కాకినాడ.

తనదాకా వస్తేనేకాని....

కావాలంటే అది చేసేది. వసంత అల్లా చెయ్య వద్దని రోజుకు రెండు మూడు సార్లయినా పోట్లాడేది.

ఒకనాడు మహాలక్ష్మమ్మ గారు మడి కట్టుకుని వంట చేస్తు న్నావ్?" అంది "వంకాయకూర, చారు, పప్పు చేస్తున్నానమ్మా అందావిడ.


ఆ పిల్ల వెంటనే "ఇవ్వాళ బీర కాయ కూరే వండాలి" అని నస్నాని రాగం మొదలు పెట్టింది. "ఏ కేలే ఏడవకు అల్లాగే చేస్తా" అని "ఒరేయ్ సుబ్బడూ నువ్వు బజారుకు వెళ్లి ఓ వీశెడు బీరకాయలు తే. ఇక్కడున్నట్టు రావాలిస్మా"అంది.

ఇదంతా వింటున్న వసంత వచ్చి "ఏడేండ్ల పిల్ల చేస్తున్న కూర కాదని వేరే కావాలంటే చెయ్యాలా. ఇది వాళ్లను పాడు చెయ్యడం కాక ఏమిటే?" అంది.



రైతు రాజా!

—సి. మాధవరావు, విజయవా



మాతాతయ్య చేతికర్ర

—కె. లక్ష్మీవరసాదేవి (8) ఏలూరు.

"నాకు తెలియదు తల్లీ. నీతో నేను వేగలేకుండా వున్నాను. ప్రతి విషయం నీకెందుకు. నా చాత గాదు. నే చదువుకో లేదు. కాని నీ పిల్లల్ని అల్లా పెంచుకో అమ్మా. నా నోటితో వాళ్లు కావాలన్నది నే కాదన లేను" అంటూ చేతులు త్రిప్పుతూ మాట్లాడింది. దాంతో వసంత చరచరా తనగదిలోకి వెళ్లింది.

ఇంటర్ చదువుతుండగా వసంతకు మధుసూదనరావు తో పెళ్లయిపోయింది. అయి చదువు మానకుండా కంటిను చెయ్యమని మధు అనగానే ఉ తబ్బిబ్బైపోయింది వసంత. ఆ గారుకూడా దీనికి చేయూత ని డం అందర్నీ ఆశ్చర్యపరచింది.

మొత్తానికి ఎమ్. బి. బి. ఎ చదువుతోంది వసంత. పెళ్లి

తనదాకా వస్తేనేకాని....


నప్పటి నుంచీ తన ఆదర్శాలను చేతల్లో చూపి, తన పిల్లలను నాయనమ్మల పెంపకపు పిల్లల్లే కాక, చదువుకున్న తల్లిదగ్గర పెరిగిన పిల్లలుగా, మణి పూసలుగా చెయ్యాలనుకుంది. దానికి పునాదులు శివ ఏడాది చదువుతుండగా పడ్డాయి. వసంతకు చక్కటి, ముద్దులు మూటగట్టే పాపాయి పుట్టింది. అయినా పాపాయి భారం మొయ్యటానికి సుభద్రమ్మగారు రెడీగా వున్నారు. వసంత చదువుకి ఆటంకం లేదు.

ఇల్లాగే మరో మూడు ఏండ్లు ఇట్టే గడిచి పోయాయి. ఇప్పుడు వసంత ప్రాక్టీస్ పెట్టింది. లత చిన్నప్పటి నుంచీ నాయనమ్మదగ్గర అలవాటు వలన తల్లి దగ్గరకు అంత వచ్చేది కాదు. వసంత ఇంట్లో వుండడంకూడా తక్కువే పాపం. వసంత ఎంత ఆరాట పడ్డా మంచి అలవాట్లు నేర్పడానికి తనకి టయిమ్ లేదు. అత్తగారు తను చెప్పిన మాట వినదు. పిల్లకు గారాబం ఎక్కువైంది.

మూడేండ్ల లత ఒకనాడు తల్లి ఇంట్లో వుండగానే మల్లెపూలు కావాలంది. సుభద్రమ్మ గారు నౌకరును పంపగా వాడు తిరిగివచ్చి "దొరక లేదమ్మ గారూ. ఈ కాలం దొరకవు కదండీ" అన్నాడు. కాని లత మారాం వదల్లేదు.




—బి. గీత (4), బెంగుళూరు.



రైలు

—బి. గీత (4), బెంగుళూరు.



రౌతు

—పీటర్ వల్కర్ (15) జర్మనీ, (మద్రాసులో అతని మిత్రుని పేర పంపించిన చిత్రం)

ఇదంతా చూస్తున్న వసంత వచ్చి లతతో నెమ్మదిగా "అల్లా పంతం పట్ట కూడదమ్మా ఇప్పుడు అవి దొరకవు. ఈ సారి తెప్పించు కుందువు గానిలే" అంది. కాని లత ఏడుస్తూ కిందబడి దొర్లడం మొదలు పెట్టింది. వసంత కోపంతో రెండు అంటించింది.

దాంతో సుభద్రమ్మ గారు "అదేమిటే పూలడిగితే ఇంత రాద్ధాంతమా? తెలియనిది అదికాక పోతే నువ్వూ, నేనూ పడతాము టే పంతం" అంటూ లేవదీయ బోయింది.

"అది కాదత్తయ్యా. మీరూరు కోండి. అసలు దీనికి ఇంత గారాం మీరే చేస్తున్నారు. కాసేపు ఏడవ నివ్వండి" అనగానే ఆవిడకు కోపం వచ్చి "అవునే అమ్మా. నీ ఇష్టం. అది నీ పిల్ల. నన్ను ఏ కాశీకో పంపండి. పీడ విరగడౌతాను" అంటూ పక్కింటికి పెత్తనానికి బయలు దేరింది. లత వచ్చి కాళ్లకు చుట్టేస్తే విదిలించుకుంటూ "అదుగో మీ అమ్మ చదువు కున్నది. శుభ్రంగా పెంచుతుంది. పో అమ్మా" అని అక్కడ నుండి వెళ్లి పోయింది. ఇహ లత ఆరున్నొక్క రాగం శ్రుతి మించింది.

ఇప్పుడిక వసంతకు లతను ఎత్తు కోక తప్పలేదు. అసలు వసంత రూల్ ప్రకారం అల్లా పంతంగా ఏడుస్తున్నప్పుడు పిల్లలను దగ్గరకు తియ్య కూడదు. కాని కాస్సే పయితే ఇల్లు ఎగిరి పోయేట్టుంది. దాంతో ఆదర్శాలను ఆవల బెట్టి దగ్గరకు వచ్చింది ఆ ఆదర్శ మాతృ మూర్తి. అసలే తల్లి దగ్గర అంత చనువు లేదు. అందులో కొట్టింది. మరింత దూరంగాపోయి "మామ్మా" స్వతహాగా పెంకె ఘటం. దాంతో అంటూ అరవడం మొదలెట్టింది.



చల్లనిగాలికి పువ్వులురాల్తే
చక్కిలిగింతకు నవ్వులు రాల్తాయ్!

—ఎస్. రామకృష్ణ (మాయవరం)

తనదాకా వస్తేనేకాని....


వసంతకు ఇప్పుడు మరొక భయం మొదలు పెట్టింది. ఇక తన లత తనదగ్గరకు రానే రాదేమో. ఈ ఆలోచనతో వసంతలో వున్న మాతృ ప్రేమ పెల్లుబికింది. లతను ఒక్క సారిగా హృదయానికి హత్తుకొంది. కారులో ఇద్దరు కలిసి తిరిగి తిరిగి కనకాంబరం పూలతో ఇంటికి తిరిగి వచ్చారు. వాళ్లను చూసి ఆశ్చర్య పోయారు తల్లీ కొడుకులు.

ఇక ఆ నాటి నుంచీ వసంత మారి పోయింది. లత తన నుండి వేరై పోతుందన్న భయంతో కొంత, సహజమైన మాతృస్నేహంతో కొంత లతను పెంచ సాగింది. అంత మరీ ముద్దు చేయదు. ఇది వరలాగానూ వుండదు. అప్పు డప్పుడు తన పతనానికి తనలో తనే విచారిస్తూ వుంటుంది. పరిస్థితుల బల్యానికి తల ఒగ్గవలసి వచ్చి ప్పుడు ఆ స్థితిలో వున్న మరే స్త్రీ మాత్రం అంతకన్న ఏం చేస్తుంది? సుభద్రమ్మ గారు మాత్రం "ఇప్పుడు నువ్వు నిజమైన తల్లి వయ్యావే" అంటూ వుంటుంది.



పేరంటానికి — బి. వెంకటయ్య, (14) సిద్దిపేట.

ఒకనాడు మహాలక్ష్మమ్మ గారు వసంతను చూడడానికి వచ్చారు. ఆవిడ "అయితే వసంతా నాకు అన్ని శ్రీరంగ నీతులు చెప్పే దానివి కదా. నువ్వు లతను అల్లాగే పెంచుతున్నావా?" అంటూ నవ్వుతూ అడిగేరు. సుభద్రమ్మ గారు సంగతంతా చెప్పగా ఆవిడ పగలబడి నవ్వుతూ "మొత్తానికి ప్రయత్నించగా వన్న మాట. కాని తల్లిప్రేమ ఎక్కడకు పోతుందే? మొదట్లో ఎట్లా అయినా నీ మాట ని[illegible]దా మను కున్నావ కా[illegible]త చదువుకున్నా నీవు ఆడదానివే కదా. ఏదైనా తన దాకా రావాలే అమ్మా. ఆ మాతృ స్నేహమే అలాంటి దమ్మా" అంటూ ఆవిడ వెళ్లి పోయారు వసంత తల వంచి అమ్మ ప్రాయంగా ఆ మాటలను గ్రహించి చిరునవ్వుతో లత వంక చూసింది లత పరుగున వచ్చి తల్లి కాళ్లు చుట్టేసింది హాస్పిటల్ ప్రయాణానికి.




By


చదువుకున్న వాడికంటె....

ఆదివారము సెలవు దినం. అయినా గుక్క తిప్పుకోకుండా చేయవలసిన హోంవర్కు వుంది. మొదట ఆల్జీబ్రా లెక్కలు చెయ్యడానికి ఉపక్రమించాను. వీటిని తగలెయ్య. దిక్కుమాలిన లెక్కలు. జీవితంలో యివి యెందుకు పనికొస్తాయో కాని యిప్పుడుమాత్రం తలకాయ తినేస్తున్నాయి. పెన్సిలు నోట్లో పెట్టి టకటకలాడిస్తూ ఒక్కొక్క లెక్కను డొక్కచించి, చెండాడి చేసి పారవేస్తున్నా. పడమటి గదిలో తాతయ్య జ్వరంతో మూల్గుతున్నాడు. వంటయింట్లో చెంబులు, బిందెలు ధ్వనిచేస్తున్నాయి. వరండాలో చెల్లాయి, తమ్ముడు కీచులాడుతూ పెద్దగా అరుస్తున్నారు. ఉయ్యాలలో పండుకున్న చిన్న చెల్లాయి కీచురాయిలాగ యేడుస్తూవుంది. ఈ గందరగోళంలో నా చికాకు అయిదు అశ్వశక్తులవరకు పెరిగింది. తల తిరిగిపోతూంది.

ధరణికోట సవిహారకుమార్

వయస్సు 14, సం. ౮

"ఇలా ఓసారి వచ్చిపో బాబూ"



రేవు కు

—యం. పాండు (15), సిద్దిపేట.

అని నీరసంగా పిల్చాడు తాతయ్య. నాకు కోపంవచ్చింది. 'వస్తున్నా' అని గట్టిగా కసిరి ఆల్జెబ్రా కాపీని నేలకు విసిరికొట్టా. నా కెదురుగా వసారాలో పడుకున్న మాకుక్క భయపడి తోకముడుచుకు పారిపోయింది.


గుమ్మంలో టకటక శబ్దమైంది. డాక్టరు రానేవచ్చాడు. మబ్బురంగు సూటు. మెళ్ళో సిల్కుగుడ్డ పేలిక. ముక్కుమీద అద్దాలు; నోట్లో సిగరెట్టు; 'గుడ్ మార్నింగ్ డాక్టర్' అంటూ వారి చేతిలోంచి మందుల తోలుసంచి అందుకున్నా. వేడి నీళ్ళు, సబ్బు, తువ్వాలు గదిలో పెట్టేశాను. డాక్టరు సూదిని శుభ్రం చేసుకుంటున్నాడు. తాతయ్య ఆముదం తాగినవాడిలాగ మొహం పెట్టి గడగడ వణికిపోతున్నాడు యేదో భూతాన్ని చూచినట్టు.

"ఏం అలా భయపడిపోతున్నారు!" అన్నాడు డక్టరు సూదిని సవరిస్తూ.

"మళ్లీ నిన్న ఇచ్చిన చోటే యిస్తారాండీ సూది? మొన్నటి నొప్పే యింకా వదల్లేదు"అన్నాడు తాతయ్య.

గట్టిగా అదిమిపట్టాము తాతయ్యని. సూది దిగిందో లేదో "చచ్చానర్రా" అన్నాడు తాతయ్య ఒక్క నిమిషంలో అంతా అయిపోయింది. డాక్టరుగారు సిరంజిని పెట్టెలో పెడ్తూ అటూ ఇటూ వెతుక్కుంటున్నారు.

"కొంప మునిగింది" అన్నాడు డాక్టరు రొమ్ము బాదుకుంటూ.



—అంగర ఉమామహేశ్వరరావు (14), మేడపాడు.

చదువుకున్న పడికంటలె.

"ఏమి జరిగిం దేమిటి?" అడిగాడు తాతయ్య కంగారుపడుతూ.

"సూది కనబడడం లేదు. మీ శరీరంలోనే వుండిపోయిందా యేమిటి" అంటూ మొహంమీది చెమట తుడ్చుకున్నాడు డాక్టరు.

"ఆ-యింకేం దిక్కు! నేనేం చేసేది! రామచంద్రప్రభో. నన్ను రక్షించు" అంటూ తాతయ్య యిల్లంతా ఒక్కటి చేశాడు.

ఈ వార్త అయిదు నిమిషాల్లో మా వీధిలో యింటింటికి పాకిపోయింది. ఇరుగుపొరుగువారు వచ్చి పరామర్శలు చేస్తున్నారు. వచ్చిన వాళ్లతో నల్లా తాతయ్య చెప్పుకుంటున్నాడు సూది తన ఒంటిలోనే వుండిపోయిందని. డాక్టరుగారు త. పట్టుకుకూర్చొని కంటిఅద్దాలలోంచి వచ్చి పొయ్యేవాళ్లను చూస్తున్నాడు. ఇంతలో నాన్నారు వచ్చారు. సంగతంతా విని డాక్టరు కేసి ఉరిమి చూశారు.

"ఇంత నిర్లక్ష్యంగా పనిచేస్తే యెలాగండీ? ముసలాయన నను నిష్కారణంగా చంపేస్తారా యేమిటి" అన్నాడు నాన్నారు.

"క్షమించాలి. పొరపాటు" ఒప్పుకున్నాడు డాక్టరు.

"అయితే యిప్పుడేం చెయ్యమంటారు?" నాన్నారు అడిగారు.

"పెద్ద ఆసుపత్రికి తీసుకెళ్ళి ఆప... చేయించి సూదిని తీయించాలి" అన్నాడు డాక్టరు.

పదినిమిషాల్లో టాక్సీ రానూ వచ్చింది. తాతగారిని ఆసుపత్రికి తీసుకెళ్లడమూ జరిగింది.

డాక్టరుగారు తోలునంచి నా చేతి కిచ్చారు. అది పట్టుకొని ఆయన ఇంటివరకు నడిచా. ఇల్లు

చదువుకున్న వాడికంటె

చేరగానే ఓ కుర్చీలో వాలాడు డక్టరు. నాకు యింకో కుర్చీ చూపించాడు.

డాక్టరుగారి భార్య వంటింట్లో యేదో సర్దుతూవుంది.

"ఎవరి మొహాం చూచానో యివాళ లేవగానే? మహాదుర్దినం. ఓ ప్రమాదం జరిగింది. పద్మా!" అని పిలిచాడు భార్యను డాక్టరు.

ఆవిడ కంగారుపడుతూ బయటికి వచ్చి చెప్పిన సంగతంతా విని విచారంగా అలాగే నిలబడిపోయింది. "అయినా సూది పూర్తిగా ఒంట్లోకి పోయిందంటారా" అన్నది ఆవిడ.

"నిస్సందేహాంగా" అన్నాడు డాక్టరు.

"నాకు భయంగావుంది, ఆసుపత్రివాళ్లు యేమైనా రిపోర్టుచేస్తారో యేమొ?"

"సూది విరిగితే కొంతభాగం ఒంటిలో వుండిపోతుంది. కాని పూర్తిగా యెలాగు దిగిపోతుందండీ మాంసంలోకి? సూదికి ఓవైపు దిమ్మెకూడా వుంటుందికదా" అన్నది ఆవిడ.

"అవును సుమా. పూర్తిగా దిగిపోవడానికి వీలుండదు." అన్నాడు డాక్టరు అనుమానిస్తూ.

"అయినా సరిగ్గా నన్ను చూడనివ్వండి" అంటూ సిరంజిపెట్టెను బల్లమీద బోర్లించింది. సిరంజితో పాటు సూదికూడా బయటపడింది.

"ఇదోనండి. సూది యిందులోనే వుంది. సరిగ్గా చూడకుండానే యేంగోల తెచ్చిపెట్టారండి." అంటూ దబాయించేసింది డాక్టరును ఆవిడ.

డక్టరు ఒక్కసారే నోరు విప్పాడు. రెండుమూడు నిమిషాల దాకా సంతోషంలో ఉక్కిరిబిక్కిరి అయిపోయాడు.

"తెలివంటే నీది పద్మా. నిజంగా యెన్నిసార్లు ఈ సిరంజిపెట్టెలో చూశాననుకున్నావు. అది కనబడితేనా దీని తస్సాదియ్యా" అంటూ లేచి చిటికలు వేయసాగాడు.

"చదువుకున్నవాడికంటె 'చాకలాడు నయం అన్నట్టుగా వుందండీ మీ వ్యవహారం" అని ఆవిడ దెప్పిపొడిచింది డక్టరును. డక్టరు వెకవెక నవ్వాడు. ఆవిడ తన నోరును చేతితో మూసుకొని కిలకిలా నవ్వింది. ఆ యిద్దరి నవ్వుల ధ్వనిలో నేనూ నా నవ్వు కలిపాను.

"పద బాబూ ఆసుపత్రికి" అని నా చెయ్యి పట్టుకొని ఆసుపత్రివైపు లాగాడు డక్టరు.

ఆసుపత్రిలో తాతయ్యను ఓ కొయ్యబల్లమీద పడుకోపెట్టి ముగ్గురు డక్టర్లు పరీక్షిస్తున్నారు. 'ఇక్కడ నొప్పిగావుందా అక్కడ నొప్పిగావుందా' అంటూ తాతయ్యను ప్రశ్నిస్తున్నారు. మేం ఉభయులం ఆ గదిలోకి వెళ్లాం. "సూది దొరికింది సార్. సిరంజిపెట్టెలోనే వుంది" అన్నాడు మా డక్టరు.

"ఎంతపనిచేశావయ్యా-వృథాగా వాళ్లని బాధపెట్టావు"అని ముగ్గురి డక్టర్లలో ఒకాయన అన్నాడు. మిగతా యిద్దరు డక్టర్లు కోపంగా చూచారు మా డక్టర్‌ని. కొంపదీసి ఆయన మీదపడి కొరుకుతారా యేం అనిపించింది.

'బ్రతుకు జీవుడా' అన్నట్టు తాతయ్య లేచి కూచున్నాడు. టాక్సీలో అందరం ఇల్లు చేరుకున్నాం.

మళ్ళీ ఆ డాక్టరును పిలవడానికి మా తాతయ్య సుతరామూ ఒప్పుకోవడంలేదు. ఆరోగ్యం చేకూరినా ఆయనకు సూదిగురించి యింకా అనుమానంగానే వున్నది. అప్పుడప్పుడు చేతితో ఇంజక్షనుచేసిన చోట చూసుకుంటాడు. నేనూ, చెల్లాయి నవ్వగానే చెయ్యి తీసి 'వెంకివెధవలు' అంటూ మా నెత్తిపై మొట్టుతాడు. ★


అత్తగారి పరాభవం

క్రిందటి దసరాకు మానాన్న గారు అక్కని బావని, పండుగకు ప్రయాణం చేయటానికి వెళ్ళారు. నాన్నగారు గుమ్మంలో కాలుపెట్టారో లేదో, లోపలనుంచి పెద్దగా మాటలు వినిపించినయి. ఏమిటా అని అలాగే నిలబడి పోయారు. మా అక్క అత్తగారయిన నరసమ్మగారు, పెద్దగాపొరుగావిడతో, "అయ్యో, వదినా మా వియ్యాల వారు నన్ను ఒక్క పండుగకూ పిలిచి ఎరుగరు" అంటూంది. "రక్షించావురా దేవుడా" అనుకుంటూ నాన్నగారు యింటిలోపలకు వెళ్ళారు. అక్క గబగబా చెంబుతో నీళ్లు యిచ్చింది.

కుశలప్రశ్నలు అయిన తరువాత "అక్కగారూ ఈ పండుగకు మీరు కూడా రావాలి" అన్నారు నాన్న. "అయ్యో నాయనా నేనెందుకు అమ్మాయిని, అబ్బాయిని తీసుకు వెళ్ళండి" అంది, యిందాక తను పోరుగావిడతో అన్న మాటలు మరచిపోయి "అలాగు కాదు మీరంతా రావాలి" అన్నారు నాన్న. "సరేలే రానంటే బెట్టు అంటారు వస్తాన్లే" అంది. ఇంతలో మా బావ వచ్చాడు. "ఏమోయ్, పండుగ యింకా నాలుగు రోజులే వుంది. రేపే ప్రయాణం, అమ్మగారు కూడా వస్తున్నారు"అన్నారునాన్న. "నాకు సెలవు దొరకదు. ముందు అమ్మనీ మీ అమ్మాయినీ తీసుకు వెళ్లండి. పండుగ రేపనగా నేను వస్తాను" అన్నాడు బావ.

బాదర్వాడ గీతాకుమారి
(వయస్సు 15 సం॥ లు.)

ఆ మర్నాడే నరసమ్మత్తగారి



సర్కస్
పిల్లా సుబ్బారావుశాస్త్రి (15) విజయవాడ.

అక్కనీ తీసుకొని మావూరు వచ్చారు నాన్న. వచ్చిన రెండు రోజులు బాగానే జరిగాయి. రేపు పండుగ అనగా ఆనాడు మధ్యాహ్నం 3 గంటలకు అమ్మ, అక్క పకోడీలు చేస్తున్నారు. ముందుగా నాన్న కాఫీ త్రాగి పండుగకు బట్టలు తేవడానికి బజారుకు వెళ్ళారు అమ్మ వంట అంతా అయినతరువాత పెద్దవాళ్లు తినవచ్చునని ముందుగా పిల్లలకు పెట్టింది. మా బుజ్జిబాబు ఏం చేశాడంటే అత్తారువత్తంగా పకోడీల పొట్లం తీసుకొని వాకిట్లోకి వెళ్లి కూర్చున్నాడు. పకోడీలు చూసేసరికి నరసమ్మత్తగారికి నోరు వూరిందికాబోలు అటు యిటు చూచి గబగబా బుజ్జిబాబుదగ్గరకు వచ్చి "అబ్బాయ్ దాహం అవుతున్నాది మంచి నీళ్లు తీసుకురా" అంది. అది నిజమని వాడు తేవటానికి లోపలకు వెళ్లాడు. ఆవిడ అటు యిటు చూచి ఒక పకోడీ నోట్లో వేసుకుంది. ఇదంతా నేను చాటునుంచి చూస్తూనే


వున్నాను. ఏం అవుతుందో అని లోపలకు వెళ్లాను. నన్ను చూసి గాబరాపడి మింగబోయింది. పకోడీ వేడి యింకా తగ్గలేదు. దానికితోడు మిరపకాయ నమిలిందో ఏమో వెంటనే కక్కేసుకుంది. పాపం కళ్ళల్లో నీళ్లు తిరిగాయి.

ఇంతలో అమ్మ, అక్క వచ్చారు. నాకు నవ్వు ఆగింది కాదు, పక్కన నవ్వేశాను. నేను నవ్వినందుకు అమ్మ కోప్పడింది. అమ్మ అంతా అర్థం చేసుకొని గబగబా పకోడీలు ప్లేటులో వేసుకొని వచ్చింది. ఆవిడ ఆ ప్లేటు విసిరికొట్టి ముఖమంతా నల్లగా చేసుకుని కూర్చుంది. ఇంతలో స్టేషనునుంచి బావ బజారునుంచి నాన్న వచ్చారు. బావని చూడ్డంతోనే ఆవిడ "ఒరేయి నేను వెళ్ళిపోతాను" అంటూ కూర్చుంది. అమ్మ, అక్క ఎంత బతిమాలినా వినలేదు. బావ విసిగత్తి బండి తీసుకురావటానికి వెళ్లాడు. ఎవరితోనూ చెప్పకుండా బండి ఎక్కింది. నాన్న, బావ ఆవిడను బండి ఎక్కించేందుకు స్టేషనుకు వెళ్ళారు. మళ్లీ నాకు నవ్వు ఆగిందికాదు. ఏమిటే అని అక్క అడిగింది. నేను జరిగిందంతా చెప్పాను. "అవునే పకోడీలు అంటే ఆవిడకు యిష్టం" అంది అక్క నవ్వుతూ. ఆమె అప్పటినుంచి మళ్లీ మాయింటికి రాలేదు. ★

గంగిరెద్దు

పొట్టి రామమూర్తి
(వయస్సు 14 సం॥)

ముఖముపై పట్టాలు!
మెడలోన గణగణలు
మెయినిండ శాలువలు!
కొమ్ములకు ఫించాలు
వెనుకాల బాజాలు!
ఎండలో కూడారు
ఎంతైన బాగుంది!
వెళ్ళివస్తానమ్మ
వెళ్ళివస్తాను!
వెళ్ళివచ్చి బువ్వ
వేగతింటాను!



అన్నయ్య పరీక్ష పోయినట్టుందిరా తమ్ముడూ! —డి. బుల్లి బాబు, రామచంద్రపురం

నేను నమ్మని కథ

జె. సరోజమ్మ

(వయస్సు 14 సం॥ లు)

అవ్వ చెప్పిన కథ విన్నప్పటి నుంచీ నా కనుమానంగానే వుంది. అసలా కథ జరిగిందేనా అని, ఏవో పత్రికల్లో చదివిన కథ చెప్పిందేమో అంటే మా అవ్వకు చదువేరాదు. ఎవరో చెప్పిన కథ నాకు చెప్పిందేమో? అయినా మా అవ్వ అబద్ధం చెబుతుందా?

అసలింతకూ జరిగిన దేమిటంటే—

"అవ్వా! ఒక కథ చెప్పవూ?" అని అడిగాను ఆనాడేమీ పొద్దు పోక.

"ఏం కథలే పిల్లా! యిప్పుడు చెప్పలేను నాకు పనుంది."


"అవ్వా! ఈ ఒక్కసారి చెప్పు. మళ్లీ ఎప్పుడూ అడగను. ఈఒక్క సారే"

"ఐతే నే చూసిన సంగతి చెప్పనా?" అంటూ మొదలెట్టింది మా అవ్వ.

"నాకప్పటికి పన్నెండేళ్లు. మా యింట్లో ఎన్నో కోళ్లుండేవి ప్రొద్దున లేస్తూనే మొహమైనా కడుక్కోకుండా గ్రుడ్లన్నీ లెక్కపెట్టటం అలవాటు నాకు. నాలుగు నాళ్ళనుంచీ రోజూ ఓ గుడ్డుతక్కువ వొస్తూంది. ఇంట్లో కెళ్ళి అమ్మతో చెప్పాను. "ఏమోనమ్మా, నాకు తెలీదు. మీ నాన్ననో తాతనో అడుగు" అంది పనిలో వుండి విసుక్కొంటూ. ఎంత ఆలోచించినా అర్థంగాలేదు. ఏమై పోతున్న[illegible]డ్లన్నీ?

ఏమై[illegible]రే ఆరోజు మేలుకుని కనిపెట్టా లనుకున్నాను. తొందరగా అన్నం తిని తాతయ్య చేతి కర్ర పట్టుకుని కూచున్నాను. అమ్మ పిలచినా వినకుండా. "ఆ పిల్లయెంత సేపు కూచుంటుంది లే అమ్మా! నిద్రవస్తే వస్తుంది." అన్నాడు తాతయ్య అమ్మతో. ఒక్కదాన్ని ఆ చిన్న బుడ్డీదీపపు గుడ్డివెలుగులో కూచుని వుండం కష్టంగానే వుంది. భయమేస్తోంది. పోనీ పడుకోరాదా అంటే అసలు విషయం తేలేదెట్లా?

కళ్ళు తెరిచి చూచేసరికి నా పక్క మీద వున్నాను. ఇక్కడి



బ్లేడ్ కట్ చిత్రం —కోటంరాజు కృష్ణవేణి (14), ఏలూరు.

కెళ్లా వచ్చానా అని ఆశ్చర్యంతో అమ్మనడిగాను. రాత్రి కర్ర దగ్గర బెట్టుకుని, బోర్లా పడుకుని, నిద్ర పోతూంటే లేపి పడుకోబెట్టిందట అమ్మ. గబగబా వరుగెత్తి చూచాను. ఏముంది? మామూలే! ఓ గుడ్డు తక్కువుంది. పగలంతా ఏమీ రావు. రాత్రే పోతున్నాయి గుడ్లన్నీ.

ఆ రోజుకూడా నిన్నటిలానే తొందరగా అన్నం తిని చలిగా వుంటే దుప్పటి కప్పుకుని కూచున్నాను. గుడ్లను ఎత్తుకుపోయేవి పాములైతే? కర్ర పట్టుకుని కూచున్న నన్ను చూస్తే యింకేమైనా వుందా? కరిస్తే? అమ్మో!

ఇంతట్లో మూలగా వున్న గాదె వద్ద కిట కిట చప్పుడైంది. ఊపిరి బిగబట్టి చూస్తున్నా. గాదెక్రింద నుంచి రెండు ఎలుకలు వచ్చేయి. అవి సరాసరి గుడ్లదగ్గరకే వెళ్లాయి. ఏం చేస్తాయో చూద్దామని వాటిని తోలలేదు. ఒక ఎలుక వెల్లకిలా పడుకుంది. మరో ఎలుక తన రెండు కాళ్ళతో ఒక గుడ్డును పట్టుకొని వచ్చి మొదటి ఎలుక పొట్టపైన వుంచింది. మొదటి ఎలుక తన నాలుగు కాళ్ళ తోను, గుడ్డును



బ్లేడ్ కట్ చిత్రం —కోటంరాజు కృష్ణవేణి

పట్టుకుంది భద్రంగా. రెండో ఎలుక మొదటి ఎలుక తోకను కరుచుకుని బండిని లాగినట్లు జరజరా లాగుతూ ఇలా రెండూ గాదెక్రిందికి పోయాయి. నాకెంతో ఆశ్చర్యమైంది "ఎలుకలకు యింత తెలివి వుంటుందా అని." అంటూ కథ ముగించింది అవ్వ.

అనుమానం పట్టలేక అడిగాను. "అవ్వా! నీవు నిజంగా యిది చూచావా? "

"ఈ కాలం పిల్లలకు వట్టి అనుమానాలు. ప్రతిదీ అనుమానమే. ఆనాడు మీ అమ్మకు చెప్పినప్పుడే నమ్మలేదు. ఇప్పుడు నీవు నమ్మలేవా పిల్లా? " అంది మా అవ్వ.

అవ్వ చెప్పిన కథ విన్నప్పటి నుంచీ నా కనుమానంగానే వుంది. అసలా కథ జరిగిందేనా అని. ఏ పత్రికల్లో చదివిన కథ చెప్పిందేమో అంటేనూ అవ్వకు చదువే రాదు. ఎవరో చెప్పిన కథ నాకు చెప్పివుంటుంది. అందుకు మాత్రం-సందేహం లేదు గురుడా సందేహం లేదు. కాని మా అవ్వ అబద్ధం చెబుతుందా? ఊఁహూ. ★

పోయిన ఫ్లాస్కు

ఎమ్. ఉమామహేశ్వరరావు

నేను మొన్న వేసవిసెలవలలో మా అక్కయ్యగారి ఊరు హైదరాబాదు వెళ్లాను. మా వాసుగాడికికూడా శలవలవడంవల్ల రెండు రోజులు హైదరాబాదు ఊరు చుట్టి రావడములోనే గడిపేశాను. ఒకనాడు మా వాసు, వాడూ వాడి స్నేహితులూ కలిసి గండిపేట చెరువుకు పిక్‌నిక్ వెడుతున్నామని నన్నుకూడా వాళ్లతో రమ్మని పిలిచాడు. మా అక్కయ్యకూడా నన్ను ప్రోత్సాహ పరచడముచేత వాళ్లతో వెళ్దామనుకున్నాను. ఆ మర్నాడు ప్రొద్దున 8 గంటలకల్లా అంతా బయలుదేరి సాయంత్రానికల్లా తిరిగి వచ్చేద్దామని ప్లాను వేసుకున్నాము. ఆ సాయంత్రముదాకా అక్కడే గడపదలచాము కాబట్టి టిఫిను ఏదైనా తీసుకెళ్లడానికి నిశ్చయించుకున్నాము. మర్నాడు ప్రొద్దుననే టిఫిను తయారుచేశాము కాని కాఫీ పట్టుకెళ్లట మెట్లాగని సమస్య వచ్చిపడింది. మా అక్కయ్యగారింట్లో ఫ్లాస్కు లేదు. అందుకని కాఫీ టిఫిను తీసుకెళ్ళడము మానుకుందామనుకుంటూండగా మా అక్కయ్య "ఒరే వాసూ! ప్రక్కవాళ్లింట్లో మొన్ననే బొంబాయి నుంచి ఫ్లాస్కు తెప్పించామని ఆవిడ అంది. ఒకవేళ అదేమన్నా యిస్తుందేమో కనుక్కొస్తానుండండి" అంటూ దాన్ని తీసుకు రావడానికి వెళ్ళింది.


ప్రక్కింటావిడ చండిక అన్న సంగతి ఆ రెండురోజులలోనే నేను గ్రహించగలిగాను కాబట్టి ఆవిడ దానిని యివ్వదనే నేను రూఢిచేసుకున్నాను. అందులో అది కొత్తది కాబట్టి ఆవిడ యివ్వదనే మేమనుకున్నాము. కాని ఏ గుణాన ఉన్నదో ఏమో ఆవిడ దానిని యివ్వటానికి ఒప్పుకున్నది. కాని అంతా తయారయి నేనూ వాసూ



బ్లేడ్ కట్ చిత్రం —కోటంరాజు కృష్ణవేణి

వాడి స్నేహితులకోసము ఎదురు చూస్తూండేటప్పుడు ఎవరో వాడి స్నేహితుడొకడొచ్చి వాళ్ళ క్రికెట్టు మాచ్‌లో ప్లేయరు తక్కువయ్యాడని వాసుగాడిని రమ్మనమని చెప్పాడు. వాడు తాను మాచ్ ఆడటానికే వెళ్తాననీ, మాతో రావడము మానేశాననీ చెప్పి ఆ కొత్తవాడితో కలిసి వెళ్లిపోయాడు. నేను ఒక్కడినే వాసు స్నేహితులతో వెళ్లడానికి జంకాను. కాని, మా అక్కయ్య నేను మళ్ళీ ఎప్పుడోకాని గండిపేట వెళ్లడానికి అవకాశముండదని చెప్పి నన్ను వాసుస్నేహితులతో వెళ్లమన్నది. వాసు లేకపోవడమువల్ల మొదట నాకు కొంచెము నిరుత్సాహముగా ఉన్నా మొత్తముమీద ఆ రోజంతా మా పిక్‌నిక్ బాగానే జరిగిపోయింది.

సాయంత్రానికి మేమందరమూ తిరిగి వస్తూన్నాము. కొంత దూరము వచ్చినాకగాని నేను ఫ్లాస్కును అక్కడే మర్చిపోయి వస్తున్నానన్న సంగతి గుర్తుకురాలేదు. ఆ మాట గుర్తుకు వచ్చేటప్పటికి నా గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి. ఎలాగైతేనేమి యీ శుభవార్త మా అక్కయ్యకు చేరవెయ్యగలిగాను. ప్రక్కింటావిడను సమాధానపరచడమెలాగని అనుకుంటూండగా మా వాసు కూడా వచ్చాడు. వాడంతా విని ఆవిడకు ఫ్లాస్కు ఖరీదు యిచ్చెయ్యడమే మంచిదన్నాడు. కాని ఫ్లాస్కు పోయిందని విన్నాకయితే ఆవిడ మనదగ్గరనుంచి రెట్టింపు ధర గుంజుతుంది. అందుకే ఫ్లాస్కు ఖరీదు ఆవిడ నోటిమీదుగానే చెప్పించిన



వర్షాకాలం —వేమూ నకి (10), కాకినాడ.

తర్వాత పోయిందన్న సంగతి బయటపెట్టవచ్చుననుకున్నాము.

వాళ్ళ యింటికి నేనూ వాసూ వెళ్ళాము. ఆవిడ మమ్మల్ని కూర్చోమన్నది. మెల్లిగా ఆవిడను బాతాఖానీలోకి దించాడు వాసు. ఆ మాటా ఆ మాటా అయినాక వాసు "అత్తయ్యగారూ మీ ఫ్లాస్కు చాలా బాగుంటుందండీ! ప్రొద్దుననగా పోసిన కాఫీ సాయంత్రముదాకా ఏమాత్రమూ చల్లారకుండా అట్లాగేఉందంటే నమ్మండి!" అన్నాడు. ఇంతలో నేనందుకొని "అంత మంచి ఫ్లాస్కు చాలా ఖరీదుంటుందేమో?" నన్నాను. వాడు "ఎంతో ఖరీదయితే బొంబాయి నుంచి తెప్పించడమెందుకు? మామూలు ఖరీదుకే మంచిది తెప్పించిఉంటారు" అన్నాడు.

ఆ దెబ్బతో ఆవిడ ఉబ్బితబ్బిబ్బయిపోయి "ఎబ్బే ఎంతో ఖరీదు లేదు. దాన్ని మొన్న బొంబాయి వెళ్ళినప్పుడు మీ మామయ్య ఆరు రూపాయలకే తెచ్చారం"ది.

ఆవిడ ఆమాట అన్నదో లేదో వాసుగాడు "మీ ఫ్లాస్కు పోయిందండీ! ఇదుగో ఖరీ" దంటూ ఆరు రూపాయలు లెక్కపెట్టి యిచ్చేసి "పదరా వెళ్దా" మన్నాడు. ఆవిడ నిర్ఘాంతపోయి చూస్తూండిపోయింది. ★


ఒక వారానికి ఎంత తుషార్
మీరు వాడుతారు?
వారానికి మీరు ఎంతవాడినా, చిరకాలంనుంచి మీకుప్రియమైన ఈ వనస్పతి కొత్తగా. ఆరోగ్యప్రదంగా ప్యాక్ చేసిన డబ్బాలలో మీకు దొరకగలదు. మీకు సౌకర్యంగా వుండగలిగినట్లు అమ్మకానికి పెట్టబడినవి. క్రిమికీటకాదులు దూరడానికి వీలులేని ఈ కొత్త డబ్బాలలో స్వచ్ఛమైన వనస్పతి తాజాగా మీకు చేరుతుంది.
10 పౌనులు?
5 పౌనులు?
2 పౌనులు?
2 lbs.
5 lbs.
10 lbs.
Tushar
తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్., కర్నూలు.
తుషార్
వనస్పతి

★ నా ఉపవాస దీక్ష ★

శిష్టా వెంకటసుబ్బలక్ష్మి

(వయస్సు 14 సం॥ లు)

అవి నా చిన్నతనపు రోజులు.

స్కూలులో చదువు ప్రారంభమైనది. మేము కొంతమంది పిల్లలము జట్టుగా ఉండేవాళ్లం. వాళ్లలో ముఖ్యులు హారిణి, పద్మ, లలిత. మా క్లాసు మొత్తంమీద నేను, లలిత చాలా దగ్గరబంధువుల్లాగా అంటే స్వంత అక్కచెల్లెళ్లలాగా మెలిగేవాళ్లం. మిగిలిన హారిణి, పద్మ మాకంటె ఒక క్లాసు తక్కువ. అయినా మేము ఇద్దరం వాళ్లతో కలవక మానేవాళ్లం కాదు. విశ్రాంతి సమయాల్లో మేము నలుగురం కలిసి ఆడుకునేవాళ్ళం.

ఇంక నాకు ఇంటిదగ్గర ఒక జట్టుండేది. వాళ్లలో ముఖ్యులు శేషమాంబ, సీత, లక్ష్మి. వీళ్లందరికీ మాఇల్లు ఒక జంక్షను లాగా ఉండేది. ప్రతి శని, ఆదివారాల్లో మేమందరము మా ఇంట్లోనే కలుసుకునేవాళ్లం. ఇతర రోజుల్లో స్కూలుంటుంది కనుక మాకు ఆటలాడుకునేందుకు పడేది కాదు. మేము వేసవి, డిశెంబరు సెలవుల్లో మా ఇంట్లోనే నాటకాలు వేసేవాళ్లం.

ఆరోజు తొలి ఏకాదశి. నేనేం చేశానంటే మా అమ్మతో పోట్లాడి ఉపవాసం ఉంటానన్నాను. మా అమ్మ "వద్దు. నువ్వుండలేవు" అంది. అయినా నే నుండగలనన్నాను. "సరే. చెప్తే వినకపోతే నేనేం చేస్తాను ఉండ"మంది. ఇంక అప్పుడు నేను హార్మోనియంతీసి పాటలు పాడటం మొదలుపెట్టాను. అంటే అది దేవుడిమీద భక్తి అన్నమాట. మెల్లిగా పన్నెండు గంటలవరకు ఉండగలిగాను. కాని ఆ తరువాత బాగా ఆకలైంది. ఏం చేస్తాను. అమ్మ చెప్పిన మాట వినలేదు. అమ్మ అప్పటివరకూ చెబుతూనేవుంది అన్నం తినమని. మనస్సులో తినాలని ఉన్నా అందరూ నవ్వుతారేమోనని నేను తిననన్నాను. సరే. నీ ఖర్మం అని ఊరుకుంది. ఇంక అప్పటినించి అంటే



బోనులో పులి —వీటూరి ప్రకాశం, 7 సం॥ లు మద్రాసు.

చూసి నవ్వడం మొదలుపెట్టారు. ఎందుకు నవ్వుకుంటున్నారో అని అనుకున్నాను. కొంతసేపయాక మా తమ్ముణ్ణి పిలిచి తమ నవ్వుకు కారణ మేమిటో అడిగాను. వాడు, నేనలా వంటింట్లోంచి వసారాలోకి, వసారాలోంచి వంటింట్లోకి తిరగడం చూచి నవ్వా మన్నాడు. నాకు కోపం వచ్చింది. ఇంక ఒక మూలకి వెళ్ళి మూతి ముడుచు క్కూర్చున్నాను.

సాయంత్రమయేసరికి కడుపులో మంట ఎక్కువైంది. పైగా ఆ రోజు మంచి పిండివంటలు చేశారు. వాటి వాసనలు పీల్చేసరికి ఉపవాసం ఎందుకు ఉన్నానా అనిపించింది. మా అమ్మదగ్గరకు వెళ్లి నేను రాత్రయేసరికి భోజనం చేస్తానన్నాను. మా అమ్మావాళ్లు ఇంకా ఎక్కువగా నవ్వడం మొదలు పెట్టారు. నవ్వితే నవ్వారని నేను మాట్లాడకండా ఊరుకున్నాను.

ఆ మర్నాడు మా అమ్మ నాకు తెలియకుండా మా ఇంటిదగ్గర ఉన్న స్నేహితులకు ఈ సంగతి చెప్పేసినట్లుంది. ఆ సాయంకాలను వాళ్లందరు నన్ను ఏడిపించటం. వీళ్ల కెలా తెలిసిందా అని అనుకున్నాను. మా అమ్మ చెప్పిందేమో అనుకున్నాను. వాళ్లలా అనేసరికి నేను ఒక ప్లాను వేశాను. వాళ్లతో అన్నాను. "మీకు మతి పోయిందా ఏమిటి? నేను ఒక్కపూట ఏమన్నా తినకపోతే ఉండలేనన్న సంగతి తెలిసే ఇల్లా అంటున్నారా? నేను ఉపవాస మున్నానని ఎవరో చెప్పటం; మీరు నమ్మటం, ఎంత బాగుందబ్బా! నేను ఒక్కపూట ఏమన్నా తినకపోతే ప్రపంచం తల్లక్రిందు కౌతుందని మీకు తెలియదూ? సాయంత్రం నేను ఇంటికొచ్చేసరికి ఏమన్నా లేకపోతే ఆరోజు ఇల్లు ఇల్లులాగా ఉంటుందా?" ఈమాటలనేసరికి వాళ్లు మరి నోరెత్తలేదు. నేను బతికాంరా బాబూ అనుకున్నాను.

మర్నాడు స్కూలుకి వెళ్లేసరికి స్కూల్లో ఉండే జట్టువాళ్లు నన్నేడిపించటం మొదలుపెట్టారు. అయ్యబాబోయ్ వీళ్ల కెలా తెలిసిందా అనుకున్నాను. వాళ్లకి సర్ది చెప్పేసరికి నా తలప్రాణం తోకకు వచ్చింది. నా సంగతి వీళ్లకెలా తెలిసిందా అని ఆలోచించడం మొదలుపెట్టాను. మా ఇంటిదగ్గర ఉండే జట్టుపిల్లల్లో ఒక అమ్మాయి మా స్కూల్లో చదివేదిలెండి. ఒకవేళ ఆ అమ్మాయి చెప్పిందేమో అనుకున్నాను. ఆ రోజు ఏదో ఒకలాగా గడిపేశాను.

ఆ సాయంత్రం ఇంటికెళ్ళి భోగట్టా చెయ్యగా నా ఆలోచన నిజమని తేలింది. ఆ అమ్మాయిని పట్టుకుని బాగా ఝాడించేశాను. ఇప్పటికీ ఆ అమ్మాయి నన్ను చూస్తే భయంగా ఉన్నట్టు కనిపిస్తుంది. ఆరోజు మొదలు ఈరోజు వరకు నేను ఎప్పుడూ ఉపవాసం మాట ఆలోచించడానికి నా మెదడుకు సమయం ఇవ్వలేదు. ఎప్పుడు ఏకాదశి వచ్చినా ఆనాడు జరిగిన తతంగం జ్ఞాపకం వచ్చేది. ఇంతకీ నేను చెప్పొచ్చేదేమిటంటే మీ రెవరైనా ఉపవాసం చెయ్యదల్చుకుంటే ముందట మీ శక్తిసామర్థ్యాలు చూచుకోండి. లేకపోతే అనవసరంగా నలుగురిలో నాలాగా నవ్వులపాలవుతారు. ★



రింగ్ బోయ్ —నాళం కామేశ్వరరావు, రాజమండ్రి.

మల్లయుద్ధం

పండుగ పుణ్యమా అంటూ పల్లె అంతా కళకళలాడుతూ వుంది. అందులో ముఖ్యంగా కోదండయ్యగారి యిల్లు. ఆ పల్లెలో కల్లా ఒక్కటే పెంకుటిల్లు. అదే కోదండయ్యగారిది. చూడ ముచ్చటగా వుంటుంది. ఇంటిచుట్టూ ఆవరణ. ఆవరణలో పూలమొక్కలు, బీరపాదు, పొట్లపాదు, ఒక తోటంత. అన్నిరకాల మొక్కలూ ఎంచక్కా పెరిగివున్నాయి.

ఇంటికి సున్నం వేయించారు. గుమ్మాలకు రంగులు పూసి చుక్కలు పెట్టారు. మామిడి తోరణాలు కట్టేరు. మట్టి నేలంతా పూర్తిగా పేడ అలికి ముగ్గులు పెట్టారు. అవే సంక్రాంతి ముగ్గులు. అందరూ - చిన్నా పెద్దా - యింటిల్లిపాదీ కొత్తబట్టలు కొనుక్కున్నారు.

నిష్టల సావిత్రి
(వయస్సు 18 సం॥ లు.)

ఇంటికి కావలసిన దినుసులన్నీ యింట్లో చేరాయి. పెద్దకూతురు కామాక్షి, అల్లుడూ రావడంతో యింటికి పూర్తి కళాకాంతులు వచ్చేయి.

“నాన్నా! అక్కా బావా వొచ్చారు” అని చిన్నపిల్ల అనే సరికల్లా చివాలున లేచి వీధిలోకి వెళ్ళాడు కోదండయ్య. కూతురినీ అల్లుడినీ లోపలకు పంపించి బండిలో సామానంతా జాగ్రత్తగా యింట్లో పెట్టించాడు.

“ఏం నాయనా! అమ్మా నాన్నా కులాసాగా వున్నారా?” అంటూ యోగక్షేమాలు విచారించింది కోదండయ్యగారి భార్య. అల్లుడు ఆవిడ ప్రశ్నలకు సరిగా జవాబిచ్చాడు. ఆ తరవాత [illegible]రితో అన్నదామె!



ఛుక్కాయాసం, వి. లక్ష్మి. 14 సం. న్యూఢిల్లీ

"ఏమే అమ్మడూ! వేగం ఆ రైలుబట్టలు మార్చుకుని స్నానం చెయ్యండి. పెరట్లో అప్పిగ దున్నాడు వాణ్ని నీళ్లు తోడించ మని చెప్పు."

"అక్కా! నా గాజులు చూడక్కా బావున్నాయా?" అంటూ ప్రక్కన చేరింది కామాక్షి చిన్న చెల్లెలు శాంత.

"చూడక్కా! నా చొక్కా ఎంత బావుందో!" అంటూ పోటీగా పరిగెత్తాడు గోపి.

"ఇద్దరివీ బాగున్నాయర్రా బాబూ! ఈ బిస్కట్ల పొట్లం తీసుకుపోయి ఆడుకోండి" అంటూ ఓ చిన్న పొట్లం వాళ్ళ చేతిలో పెట్టింది కామాక్షి. ఇద్దరూ తుర్రుమని వీధిలోకి పారిపోయారు. ఆతరవాత కోదండయ్యగారూ అల్లుడూ కొంతసేపు ఏవో పంటలగురించీ పాడిగురించీ మాట్లాడుకున్నారు. "ఊళ్ళో ఎరిగున్నవాళ్లు కూడా అల్లుణ్ని చూడ్డానికి వచ్చారు. వాళ్లందర్నీ సాగనంపి అల్లుడు స్నానంచేసివచ్చేసరికి బాగా పొద్దెక్కిపోయింది. అందరూ సరదాగా భోజనాలు ముగించారు. సాయంత్రం చల్లగాలికి కోదండయ్యగారూ అల్లుడూ పొలాల గట్ల మీదికి షికారు వెళ్లారు. తెల్లవారితే భోగిపండుగ.

రైతులంతా చెరుకుగడలు అరటి గెలలూ రేగుపళ్ళూ తెచ్చి కోదండయ్యగారి కిచ్చారు. ఈ సంభారమంతా బండీలో వేయించుకుని అల్లుడూ మామా సాయంత్రానికి యిల్లు చేరుకున్నారు. కామాక్షీ, తల్లీ మర్నాటికి కావలసిన



బంతిలేదే —పి. నాగేశ్వరరావు, ఒంగోలు.

గలు నానవేసి వుంచారు. అక్కడితో మర్నాటికి కావలసిన ప్రయత్నాలన్నీ పూర్తయ్యాయి.

రాత్రి భోజనాలదగ్గిర కోదండయ్యగారు అల్లుడితో అన్నారు:-

"ఊళ్ళో దొంగ లెక్కువగా తిరుగుతున్నారనీ, జాగ్రత్తగా మెలకువగా వుండకపోతే తలుపులు త్రవ్వేసా కేస్తారనీను!" కాని అల్లుడు మాత్రం పిసరంతయినా జంకలేదు. పైగా మామగారికి సలహా యిచ్చాడు.

"ఎందుకండీ! ఏం భయంలేదు - మీరు పెరటి వరండాలో పడుకోండి. నేను వీధి వరండాలో పడుకుంటాను. మిగిలినవాళ్లంతా యింట్లో పడుకుంటారు. ఆవరణలో ఎవడైనా అడుగుపెట్టాడంటే వాడి పాపం పండిందన్నమాటే!" అన్నాడు.

మల్లయుద్ధం

కోదండయ్యగారికి యీ సలహా బాగా నచ్చింది. అల్లుడు నిజంగా అంతపనీ చెయ్యడానికి సమర్థుడే. బాగా కసరత్ చేసినందువల్ల కండలు తిరిగి దుండులా వున్నాడు. పట్టుమని పాతికమందిని ఒక్కపెట్టున కొట్టగలడు. కోదండయ్యగారికికూడా వయసు మీరినప్పటికీ దారుఢ్యంమాత్రం తగ్గలేదు. అల్లుడంతటి బలశాలి కాకపోయినా అంతో యింతో నలుగురి మను

ష్యల్ని అమాంతం నిలబెట్టేయగల ధైర్యం బలం వున్నాయి. అందరి భోజనాలు అయ్యాయి మొదట అనుకున్నట్టు అల్లుడు వీధివరండా లోనూ, మామగారు పెరటివరండా లోనూ పక్క వేసుకున్నారు. క్రమంగా సద్దు మణిగింది. రాత్రి పెరిగింది. ఇంట్లో వాళ్లందరికీ బాగా కునుకుపట్టింది. అటు అల్లుడూ యిటు మామా కొంతసేపటివరకూ మేలుకుందామని ప్రయత్నించారు. కాని నిద్రా దేవతని గెలవడమంటే మాటలా! అది ఒక్క లక్ష్మణ మూర్తికే చెల్లింది. అతనికైనా పధ్నాలుగేళ్ల వనవాసమప్పుడే. పట్నంలోకి తిరిగి రాగానే తిరిగీ పట్టుకుంది అలంటిది [illegible] గారూం అల్లుడూ అనగా ఏమాత్రం. ఇద్దరికీ నిద్దర పట్టేసింది.


ఆపరణలో ఏదో గభీమని గంతి చప్పుడయింది. చటుక్కున అటున్న మామగారికీ యిటున్న అల్లుడికీ ఒకేసారి తెలివొచ్చింది. ఇద్దరూ లేచి కూర్చున్నారు. ఇంటికి ఎడమప్రక్కనున్న మొక్కల్లో ఏదో గలగలా శబ్దమయినట్టు అల్లుడికి తోచింది. దొంగే అని అల్లుడు నిశ్చయం చేసుకున్నాడు. క్రమంగా ఆ శబ్దం కదులుతూన్నట్టయింది.

సరే యింకేం! దొంగాడిపని పట్టించేద్దామనుకున్నాడు. మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ పిల్లిలా గోడవారంట పెరటివైపు బయల్దేరాడు. అటున్న మామగారికీ వినిపించింది యీ గలగల శబ్దం. అయితే ఆయనకు కుడిప్రక్కనుంచి వినిపించింది. ఆయనా అదే నిశ్చయించుకున్నాడు - దొంగ యింట్లో దిగేడని! మెల్లగా ఆయనా మంచం దిగాడు. ఈయన కుడిప్రక్కనుంచి నడకసాగించాడు.

ఎడమప్రక్కనుంచి పెరట్లోకి వస్తూన్న అల్లుడికి కుడిప్రక్కనున్న గోడవారనుంచి వస్తూన్న మామగారు లీలగా కనుపించారు.

నా చిత్రంలో తప్పులు పట్టుకోండి!

—— క. యస్. శర్మ (9), హైదరాబాద్.



నా గడియారానికి ముల్లు లేవు. నా నిచ్చెనకు మెట్లు లేవు. నా జోతున్నకి పీక లేదు.
భావం : ఈ మూడూ లేకపోతే బ్రతుకు అల్లకల్లోలం.

కోకిలా!

కోకిలా పాడుమా!
వీనుల విందుగా
సొంపగు పాటలా
ఇంపుగ పాడుమా
ఆకుల చాటుగా
రెమ్మల మాటుగా
కమ్మని పాటలా
కోకిలా పాడుమా!
నీగొంతు వినిపించు
సరిగమ పదనిసలు
నీపాటలో మెదులు
త్యాగరాజ కృతులు.

నీపాటలో దొరలు
రతనాల ముత్యాలు,
తాన్సేను పాడిన
అమర గానాలు.

నీపాట కదిలించు
సకల ప్రాణులను
నీపాట కరగించు
చరాచరము ను.

నీపాటా నావీణా
మేళవించీ
తీయని రాగము
ఆలాపించీ
కమ్మని పాటలు
పాడుదమా
ఎల్లరకూ విని
పించుదమా.

యడవల్లి నరసింహారావు (14) సం॥ లు.

మల్లయుద్ధం

"భేష్! దొంగాడు కన్నం త్రవ్వడానికే చూస్తున్నాడు. మామగారికి తెలివొచ్చినట్టులేదు ఈమాత్రం దానికి ఆయన్ని లేపడమెందుకు - నేనే వాడిపని పట్టించేస్తాను" అనుకున్నాడు.

మామగారికీ యిదే ఆలోచన తట్టింది. "అల్లుడు లేచినట్టులేదే" అయినా అతగాణ్ణి లేపడమెందుకు. లేపొద్దన్న అందరితోనూ గొప్పలు చెప్పుకుంటాడు. కాకపోయినా యీ కాస్తపని నేను చెయ్యలేనా" అనుకున్నాడు.

ఇలా అనుకుంటూ అతనూ రెండడుగులు వేశాడో లేదో గభీమని ఎవరో మీదపడి అతని నడుం పట్టుకున్నారు. చుట్టూ కటికచీకటి. ఒకరి మొహం మొకరికి కనిపించలేదు. ఆ మీదపడ్డ మనిషి తన అల్లుడే అని మామగారికి తెలీదు. తన చేతికిచిక్కిన మనిషి మామగారే అని అల్లుడికీ తెలీదు. తన మీదపడి పట్టుకున్నవాడే దొంగ అని మామగారు అనుకున్నాడు.

వెంటనే చేతులుజాడించి ఆచి పెట్టి అల్లుడి నడ్డిమీద ఒక్క చరుపు చరిచాడు. ఆ దెబ్బతో అల్లుడికి ఒళ్లు కాలెక్కిపోయింది. కోపం రెండింతలయింది. "దొంగవెధవ! ఎంత గట్టిగా కొట్టేడు. కానీ చెప్తాను" అని మనసులోనే అనుకొని ఓ చేత్తో నడుం పట్టువొదలకుండానే రెండో చేత్తో అంతకు రెండింతల బలంతో మామగారి నడుంమీద ఛెళ్లున చరిచాడు.

మామగారికి ప్రాణాలు పోయినంత పనయింది. కాని మొండి బలం తెచ్చుకుని నోరు మెదపకుండానే అల్లుడి నడ్డిమీద తిరిగీ ఒక్క వీశెగుద్దు వేశాడు. అల్లుడుమాత్రం వూరుకుంటాడా? తిరిగీ ఓ అణుపు అణిచాడు. అక్కడితో యిద్దరూ ఒళ్లుమరిచి గుభీమంటే గుభీమని ఒకరివీపుమీద ఒకరు గుద్దుకోసాగేరు. ఈ ధ్వని అంతకంతకూ పెద్దదై యింట్లోవాళ్ళకూ యిరుగుపొరుగువాళ్ళకందరికీ తెలివొచ్చేసింది. అందరూ ఏమిటంటే ఏమిటని దీపాలుపట్టుకుని పరిగెత్తుకొచ్చారు. అల్లుడూ మామా యింకా తన్నుకుంటూనే వున్నారు.

"అయ్యో! ఇదేమిటీ యీ దురన్యాయం! అల్లుడు మామా తన్నుకుంటున్నారు!" అని అంతా గోలెత్తారు.

"దొంగ కాడూ!" అంటూ తెల్లబోయాడు కోదండయ్య.

"అయ్యో! మీరా! దొంగాడనుకునే యింతసేపూ మల్లయుద్ధం చేశాను. క్షమించండి" అంటూ మామగారి కాళ్లమీద పడ్డాడు అల్లుడు.

"అయ్యో! ఎంతపనయింది! యిద్దరిఒళ్ళూ ముద్దయింది" అంటూ బుగ్గలు నొక్కుకుంది కోదండయ్యగారి [illegible]

ఊ[illegible] యీ కథవిన్న ఆ వూరి జమీందారుగారు అల్లుడూ మామలకు చెరో నూటపదహార్లూ, పట్టుబట్టలూ కట్నంగా పంపించారు. ★

అక్టోబరొకటి

మధురాంతకం రాజారాం


తెలుగుపాపా రావె!
పూలు కొనితేవె!
పూజనీయులు వీరు!
పూజించి పోవే!
జాతిలో వేరూని
పాతుకొనిపోయిన
కల్మషమ్ముల నెల్ల
కడిగివేయుటకొఱకు
వీరాధివీరుడై
పోరాడినట్టి, వీ
రేశలింగ మ్మితడు!
మనకు యుగపురుషుండు!
తెలుగుపాపా...

దేశ మంటే మట్టి
కాదు, మానవు లనుచు
మంచికే గౌరవము
కులమునకు కాదనుచు
క్రొత్త నీతులతోడ
క్రొంగొత్త రీతితో
కవిత చెప్పె నితండు!
ఘనుడు మన గురజాడ!
తెలుగుపాపా...

అజ్ఞాన తిమిరాల
నదిలించి త్రోలి
విజ్ఞాన జ్యోతులను
వెలిగించి, మించి
తెలుగు దేశమ్ములో
వెలుగు నింపినవాడు
ఆరాధ్యనీయుండు
అతడు నాగేశ్వరుడు!
తెలుగుపాపా...

తన నిండుప్రాణాల
తృణముగా నెంచి,
ముక్కోటి ఆంధ్రుల కు
ముదము చేకూర్చ
దివి కేగెనే చెల్లి!
ధీరుం డితండు!
పొట్టి రామన్నకీ
భువి నెవరు సాటి!
తెలుగుపాపా...

అఖిలాంధ్ర జగతికే
ఆనంద మొసగు
అక్టోబ రొక్కటీ
అరుదెంచెనమ్మా!
మెలకువలో గాని
కలలోన గాని
మనజాతి నాయకుల
మరువ తగదమ్మా!
తెలుగుపాపా...



"అమ్మగారికి చాలు అయిదువరహాలు" —వి. గంగరాజు (13) విశాఖపట్నం.



మాసేపల్లి వెంకటేశ్వరరావు. (7 సం॥)

విక్రమ్ ప్రొడక్షన్స్‌వారి "మా గోపి"లో మాస్టర్ వెంకటేశ్వర్ గా ప్రేక్షకులకు తొలిసారిగా పరిచితుడయ్యాడు. మొదటి చిత్రంతోనే మంచినటుడనిపించుకున్నాడు. ప్రస్తుతం మూడో క్లాసు చదువుతున్నాడు.



మాస్టర్ నాగేశ్వరరావు (9 సం॥)

చంద్రహారం, తోడుదొంగలు, రాజా పేద, పరివర్తన చిత్రాల్లో నటించాడు. "పరివర్తన"లో సీనియర్ నాగేశ్వరరావు తమ్ముడుగా నటించి జూనియర్ నాగేశ్వరరావు బిరుదానికి తగిన వాడనిపించాడు. ఇప్పుడు సాధనావారి "సంతానం", ప్రతిభా వారి "రేచుక్క", అన్నపూర్ణావారి "దొంగరాముడు" చిత్రాల్లో నటిస్తున్నాడు.

కన్నీటికి మారుపేరు
"మా గోపి"

"మా గోపి" ని మీరు చూశారా? గోపీ ఎంత మంచివాడనుకున్నారు? పొద్దున్నే నిద్ర లేస్తాడు. లోకానికే తల్లీ, తండ్రీ అయిన సీతారాములకు నమస్కారం చేస్తాడు. దొడ్డమ్మకు ఇంటి పనుల్లో సాయం చేస్తాడు. అంట్లు తోముతాడు, నీళ్లు తోడుతాడు, గొడ్లకు గడ్డివేస్తాడు. బుద్ధిగా చదువుకుంటాడు. అందరిచేతా మంచివాడనిపించుకోవాలని ఎంతో ప్రయత్నిస్తాడు.

కాని.........

దొడ్డమ్మ అతనికేసి కన్నెత్తి చూడదు, నోరువిప్పి మాటాడదు, తనకూతురు తారను అతనితో మాట్లాడ నివ్వదు. అన్న బలరాం అతన్ని చూసి చీదరించుకుంటాడు. ఇరుగు పొరుగు వాళ్లు అతన్ని చూస్తేనే ఆమడ దూరం తొలగిపోతారు. తోటి పిల్లలు అతని లడ్డూలు తింటారు గాని, తమతో ఆడుకో నివ్వరు. ఎవ్వరికీ అతని మీద సానుభూతి లేదు, ఒక్క పెద్దనాన్నకి [illegible] పెద్దనాన్న మంచివాడు. [illegible]మూర్తి. గోపీని చిన్నప్పటి నుంచి తన చేతుల్లో పెంచాడు. గోపీ కంటతడి పెడితే తల్లడిల్లిపోతాడు. గోపీని ప్రపంచపు పాము

కోరల నుంచి రక్షించేది ఆయనొక్కడే.

ఇంతకీ గోపీ చేసిన పాపమేమిటి? ఏడెనిమిదేళ్లు నిండని ఈ సుకుమారుడు ఎవరికిగాని చేసిన అన్యాయ మేమిటి.?

ఏమీ లేదు. అతడు పుట్టగానే తండ్రి, తల్లి ఇద్దరూ పోయారు. పుడుతూనే తల్లిదండ్రులను మింగాడని అశుభంశుభం తెలియని పసికందును అంతా ఆడి పోశారు. అతడు అరిష్ట దాయకుడని, అశుభ సూచకుడని నిందించారు. పాల కోసం గుక్కపట్టి ఏడుస్తున్నా ఒక్క అమ్మలక్క దగ్గరికి రాలేదు. పదేళ్ల వాడు అన్న బలరాం మాత్రమే తమ్ముణ్ణి రాత్రంతా కాపాడదు. మరొక ఊళ్లోవున్న పెద్దనాన్నకి ఈ సంగతి తెలిసి పరుగెత్తుకొచ్చాడు. బలరాంనీ గోపీని తన యింటికి తీసుకు పోయాడు. దొడ్డమ్మకు కూడా గోపీమీద జాలి కలిగింది గాని, చుట్టు పక్కల ఉన్న శకున పక్షుల మాటలు విని, గోపీని ఆదరించ లేదు. ఆమె కూతురు తార మాత్రం గోపీ గోపాల కృష్ణుడిలా ఉన్నాడని ముచ్చట పడింది. కాని తల్లి చూస్తుండగా అతన్ని ఎత్తుకోటానికి భయపడేది.

గోపీ కొద్దిగా పెద్దవాడయ్యాడు. అతని అన్న బలరాం పెద్దవాడై పెద్దపరీక్షలు ప్యాసై, ఉద్యోగం సంపాదించాడు. కాని చిన్నప్పటి ప్రేమ ఏమైందో, తమ్ముడంటే చిరాకు పడేవాడు. అతనికీ తమ్ముడు అరిష్ట కారకుడనే నమ్మకం. పెద్దనాన్న రాముడా సొక్కడే ఆయింట్లో గోపికి శ్రీరామరక్ష.

బలరాంకి పెళ్లయింది. పెద్దలంతా చేరి గోపీని పెళ్లిచూడ నివ్వలేదు. ఇంటి కప్పమీంచి పెళ్లి ఊరేగింపు చూస్తున్నాడు గోపీ. కాలుజారి పడ్డాడు. వదిన సుశీల ఎంత అందమైందో, అంత మంచిది. ఇంటికప్పమీంచి పడిన గోపీని



మానేపల్లి కృష్ణమూర్తి (10 సం॥)

మాస్టర్ వెంకటేశ్వర్ అన్న. నా యిల్లు, నిరుపేదలు, రక్తపాశం (తమిళం), మా గోపి చిత్రాల్లో నటించాడు. ఇప్పుడు వి. ఎస్. పి. పిక్చర్స్‌వారి "సిపాయి చిన్నాన్న"లోనూ, గోకుల్ వారి "వదినగారి గాజులు"లోనూ నటిస్తున్నాడు. నాలుగో క్లాసు చదువుతున్నాడు.



బేబీ గిరిజ (11 సం॥)

పెళ్ళిచేసి చూడు, ప్రియురాలు, లక్ష్మి, నాళ పిరందకల్ (తమిళం) చిత్రాల్లో నటించింది. ఇప్పుడు రోహిణివారి "బీదల ఆస్తి"లోనూ, శోభా వారి "బాలసన్యాసమ్మ"లోనూ నటిస్తోంది. ఫస్టు ఫారం చదువుతోంది.



"ఏవా అమ్మాయిని మా అబ్బాయికి..."
—పిల్లా సుబ్బారావుశాస్త్రి (15) విజయవాడ.

"మా గోపీ"

చూసి, చిన్నప్పుడే తల్లి తండ్రులను పోగొట్టుకున్న సుశీలకి ఎంతో జాలికలిగింది. ఆరోజు నుంచీ అతనికి తల్లి, తండ్రీ, నేస్తం అన్నీ వదినే. గోపీని తన భార్య ఆదరించడం బలరాం కిష్టంలేదు. కాని ఎవర్నీ లెక్కచేయకుండా సుశీల గోపీని కన్న తల్లిలా చూసేది.

ఉద్యోగంచేస్తున్న బలరాం వక్క ఊరికి బదిలీఅయి వెళ్లిపోయాడు. గోపీని సుశీల తమతో తీసుకు వెడదామనుకొందిగాని అంతా వద్దన్నారు. గోపీ పెద్దనాన్న ఇంట్లోనే ఉండిపోయాడు. పెద్దనాన్నకు ఒకసారి జబ్బు చేసింది. ఆ జబ్బుకి గోపీ కారణమని అంతా ఆడిపోసుకున్నారు. శకునపక్షుల మాటలు విని దొడ్డమ్మ గోపీని ఇంట్లోంచి తరిమేసింది. పెద్దనాన్నకి ఈ సంగతి తరవాత తెలిసి జబ్బుగాఉన్నా, లేచి గోపీని వెదుక్కుంటూ బయల్దేరాడు.

గోపీ వదిన ఇంటికి వెళ్లాడు. అక్కడ అన్న బలరాం అతన్ని ఇంట్లోకి రానివ్వలేదు. గోపీ వెనక్కి వచ్చేస్తున్నాడు. అతడు వచ్చిన సంగతి విని వదినకూడా అతన్ని వెదుక్కుంటూ బయల్దేరింది.

ఆసమయానికి గోపీ రైలుకట్ట ప్రక్కగా నడిచి వస్తున్నాడు. రైలు పట్టాలు తొలిగిపోయి ఉండడం చూశాడు. పట్టాలు తొలిగిఉంటే రైలుకీ, రైల్లోనివాళ్లకీ అపాయమని అతనికి తెలుసు. వెంటనే చొక్కా విప్పేసి, దాన్నే జెండాలాగ ఎగరేస్తూ, ఎదురుగావస్తూన్న రైలువైపు పరిగెత్తాడు. రైలు ఆగింది. డ్రైవరు దిగివచ్చి రైలు కెదురుగా ఎందుకువచ్చావని గోపీని కొట్టాడు. తరవాత పశ్చాత్తాప పడ్డాడు. ఇంతలో అటు పెద్దనాన్నా, దొడ్డమ్మా, తారా, ఇటు అన్నా, వదినే అక్కడికి చేరుకున్నారు. పోయాడనుకొన్న గోపీ దొరికినందుకు సంతోషించారు. తన తమ్ముడుచేసిన సాహసకార్యం విని బలరాం తను అతన్ని ఏవగించుకున్నందుకు సిగ్గుపడ్డాడు.

శకునాలు, గిదనాలు అని పిచ్చినమ్మకాలు పెట్టుకుని తోటిమానవుల్నీ, అందులో పసిపాపల్నీ నిరాదరించేవాళ్లే అసలైన శకునపక్షులని ఈ చిత్రం నిరూపిస్తుంది.

ఇందులో గోపీగా మాస్టర్ వెంకటేశ్వర్, అతని పెద్దనాన్నగా నాగయ్య, దొడ్డమ్మగా జి. వరలక్ష్మి, అన్నగా నరసింహారావు, వదినగా జమున, శకునపక్షులైన దంపతులుగా రేలంగి, ప్రభావతి నటించారు. బి. ఎస్. రంగా డైరెక్టు చేశారు. కొవ్వలివారు మాటలు, అనిసెట్టి పాటలు వ్రాశారు. సంగీత దర్శకులు విశ్వనాథం, రామమూర్తి.

వీరందరిలోకీ ఫస్టుమార్కు అందరిలోకీ కుర్రవాడైన మాస్టర్



డిస్ట్రిబ్యూటర్లు:

ఆంధ్ర: భవాని పిక్చర్స్, నిడదవోలు.

సీడెడ్: వసంత పిక్చర్స్, గుంతకల్లు.

నైజాం: వై. నారాయణరావు, C/o భవానీ పిక్చర్స్, భీమవరం.

ఇతర వివరాలకు:

యూనియన్ పిక్చర్స్, మద్రాసు-14.



'మాగాపు సుధాకరం (1? సం॥)

బాల తారలందరిలోకీ ప్రసిద్ధిపొందినవాడు. దీక్ష, సౌదామిని, కన్నతల్లి, పెంపుడు కొడుకు, ముగ్గురు కొడుకులు, సవితి పోరు, ఇన్‌స్పెక్టర్, అమ్మలక్కలు, నా యిల్లు, దేవదాసు, నిరుపేదలు, రక్తపాశం (తమిళం), వేలైకారన్ (తమిళం) చిత్రాల్లో నటించాడు. ఇటీవలి "రాజా పేద"లో యువరాజుగానూ, నిరుపేదగానూ ద్విపాత్రాభినయం చేసి ప్రేక్షకుల్ని మెప్పించాడు. ప్రస్తుత చిత్రాలు వినోదావారి కన్యాశుల్కం, రోహిణీవారి బీదల ఆస్తి, ఆనందావారి మేలుకొలుపు, రాజా పేద (తమిళం), బాలయోగి, కాళహస్తి మహాత్మ్యం (హిందీ, తెలుగు) మోడరన్ థియేటర్స్‌వారి ఒక చిత్రం, ఎవిఎమ్ వారి వదిన.



తోటపల్లి మోహన్ (15 సం॥)

ప్రకాశ్‌వారి "బాలానందం"లో నటించాడు. విడుదల కానున్న సాహిణీవారి "అమరసందేశం"లో నటిస్తున్నాడు. స్కూలు ఫైనలు చదువుతున్నాడు.

బాల తారల ఫొటోలు తీసినవారు

బి. ఎస్. భూషణ్ — మద్రాసు.

వెంకటేశ్వర్ దే. బాలనటులు నటించిన తెలుగు చిత్రాలు చాలా చూశాంగాని, ఇంత చక్కని నటన ఎక్కడా చూడలేదు. మాస్టర్ వెంకటేశ్వర్ కోసమే గోపి పాత్ర సృష్టించారా అన్నంత బాగా సరిపోయాడు. అతడు కంట తడిపెట్టినప్పుడల్లా మనకుకూడా కళ్లు చెమ్మగిలుతాయి. "నన్ను చూడవద్దు. నేను అరిష్టాన్ని," అని, "నేనే ఇంట్లోంచి వెళ్లిపోతాను; మీరే సుఖంగా ఉండండి," అని అన్నప్పుడల్లా మన హృదయాలు కరిగిపోతాయి. కొంతమంది బాలనటులు పెద్దవాళ్లలాగ పోజులుపెట్టి, పెద్దవాళ్లలాగ నటిస్తే మంచినటు లనిపించు[illegible]టామనుకుంటారు. ఈ అభి[illegible] కాదు. చిన్నపిల్లలు చి[illegible]లకి సహజమైనవిధంగా నటిస్తేనే చూసేవాళ్లకి సానుభూతి కలుగుతుందని అతనికి తెలుసునల్లే ఉంది. అందుకే ఎక్కడా నటించినట్టు కనిపించకుండానే, మన గుండెలు పిండి కన్నీళ్లు తెప్పించాడు. జీవితంలో తల్లి చల్లని చూపుగాని, ఏ ఒక్కరినుంచీ ఒక్క మంచిమాటగాని ఎరుక్కుండా, లోకంచేత తరమబడుతున్న నిస్సహాయుడిలాగ, అతడి కళ్లు కన్నీళ్లు నిండిన కడవల్లాగ కనిపిస్తాయి. అంత చిన్నపిల్లడినుంచి అంత మంచి నటన రాబట్టగలిగిన డైరెక్టరును మెచ్చుకోకుండా ఉండలేము. ఇకపోతే నాగయ్య, జమున. 'ఇంత మంచి పెద్దనాన్న, ఇంత మంచివదినె ఉంటే ఎంత బావుంటుంది,' అని మనకు అనిపించేంత బాగా వీరు నటించారు.

గోపిలాంటి అనాథ బాలుడు, నిస్సహాయుడు, బుద్ధిమంతుడు మీకెక్కడనా తటస్థించితే, 'మాగోపి'లోని జడిపిల్లలాగ కాకుండా, ఆదరంతో చూడండేం! ★

నా హీరో ఫీట్సు

చేపూరి శ్రీరామారావు - (13 సం), తుని.

ఇది నాకు ఎనిమిదేళ్ళున్నప్పుడు జరిగిన సంగతి. నాకు చిన్నప్పటి నుంచీ సినిమాలంటే బలే ఇష్టం. అందరికీ ఇష్టమే కాని నా పద్ధతి వేరు. నేను సినిమా చూశానంటే చూసినట్టుండను. అదే నాలో ఉన్న గొప్ప చిక్కు.

నేను ఆ సినిమాలో హీరో చేసిన ఫీట్సు అన్నీ జ్ఞాపకంవుంచుకుని మాయింటి పొరుగునున్న హరినీ, అవతలింటి ఆనంద్‌ను పిలిచి మా గొడ్లో మధ్యాహ్నంవేళ తూ. చ. తప్పకుండా ఆడేవాణ్ణి. మధ్యాహ్నం నాన్నగారు ఆఫీసుకు పోతారు. అమ్మ నిద్దరోతుంది. అన్న స్కూలుకెళ్తాడు. అదే మా తీరికసమయం. నాన్నగారు లెక్కలు చేయమనరు. అమ్మ ఏ పనీ చెప్పదు. అలాంటి సమయంలో మంచి ఉషారుగా ఎంత ఎండలోనైనా సరే ఆడుకొనే వాళ్లం.

నేను రాజకుమారుడను. ఆనంద్‌కు కొంచెం ఆడ పోలికలుండటంవల్ల వాడు రాజకుమార్తె. ఇక మా హరిగాడు విలన్. ఇవి మా పాత్రలు. సమయానుకూలంగా వీలునుబట్టి మా పాత్రలు మారేవి అనుకోండి. మా పెరటి జామిచెట్టు ఎండిన కొమ్మలు మా ఖడ్గ రాజంబులు. ఇంక అశ్వాలంటారా, జామిచెట్టు పలవలూ, దక్షిణంవైపు పిట్టగోడలూను. ఇలా అప్పటి కవ్వాడు వలయు పరికరాలు సమకూర్చుకునేవాళ్ళం.

ఆవేళ ఆదివారం. మా ప్రోగ్రాం ప్రకారం మాయింటి పెరట్లో సరిగా మట్ట మధ్యాహ్నం అంతా పడుకొనే వేళకి సమావేశమయ్యాము. మేమిలా ఆడుకొంటున్నాము. నేను జామిచెట్టు ప్రక్కనున్న రాళ్లగుట్ట మీదనుంచి వీరావేశంగా క్రింద కురికి యుద్ధం చేస్తున్నాను. దూరంగా ఆనంద్ నే తెచ్చిన మానాన్నగారి మల్లుపంచె కట్టుకుని (చీరలాగ) నిలబడ్డాడు. ఇంతలో వాడు ఒక్క అరుపు అరి

ముద్దు నడకలు

చైనా అను దేశ మెప్పు
  డైనా విన్నావా?
కైనా అను మందు నెప్పు
  డైనా కొన్నావా?
మైనా అనుపిట్ట నెప్పు
  డైనా కన్నావా?
పైనాపిలు పండు నెప్పు
  డైనా తిన్నావా?
కారునెక్కి రోజా షి.
  కారు కెళ్ళినావా?
తారు రోడ్డుమీద కాలు
  జారి త్రుళ్ళినావా?

దూరతీరమేగి వాన
  కారులోపు రావా?
దారవారితోట నేతి-
  బీరకాయ తేవా?

మందు వేసవగుట వాన
  లుండ నేర విచట.
ఎండివాడినట్టి పూల
  దండ వాననెచట?
బెండుతీసి ఒక్క దార
  పుండ చుట్టు మచట.
పండువంటి చిన్నబిడ్డ
  లుండ ముద్దుముచ్చట.

నేతి పద్మావతి (10 సం॥లు.)


నా హీరో షిప్పు

చాడు: "బాబోయ్ పామురా! పాము! రక్షించండి!" అంటూ, గబాల్న మహా భయంకర పోరాటంలో, క్రిందా మీదా కానక దొర్లు తున్న మామీద గెంతాడు. మరి పామంటే మాకూ భయమేకదా! ఎందుకైనా పైన వాడే వున్నాడు, వాడినే కుట్టుతుందని ముగ్గురమూ చాప చుట్టుకున్నట్టుగా ఉండి పోయాం! ఇంతలో నేను హీరో నన్న విషయం నాకుస్ఫురించింది. వెంటనే ఉండండ్రా! పామైనా గీమైనాసరే మదీయ ఖడ్గరాజం బుతో ఇదే తుక్కు-తుక్కు చేసేస్తా, భయపడకండి" అంటూ నా మీద పడిన ఆనంద్‌ను తోసి పారేసి వాడు చూపించిన చోట చూస్తే చిత్రం-మా ఆనంద్‌ను కాదు కాదు రాజకుమారుని అమాంతంగా భయపెట్టిన మహా ఘోర భయంకర కీటకాధము డింకా అక్కడే ఉన్నాడు. ఇంతకీ అదే మిటంటే ఒక ఊసరవెల్లి. ఇదంటే ఆనంద్‌కు బ్రహ్మాండమైన భయం.

అయితే నేను హీరోనన్న విషయం మీకు తెల్సుకదూ: వెంటనే నా ఖడ్గంబు తీసుకొని దాన్ని సంహరించడానికి లంఘించాను నా తీవ్ర ధాటికది తాళజాలక పారిపోయింది. దాన్ని కొడదామని ఎత్తిన దెబ్బ విలన్‌హరికి గట్టిగా తగిలింది. "చచ్చాను రోయ్" అని అరుచు కుంటూ వాడు పెడబొబ్బ లెట్తూ వుక్రోషం పట్టలేక ప్రక్కనున్న కంకరరాయి తీసుకొని అమాంత నా మీద విసిరేశాడు. నేను హీరో కదూ! అందుచేత ఆ దెబ్బ తప్పించు కొన్నాను.

విధివశాత్తూ అది అలాపోయిసిట్ట గోడదాటి ప్రక్కింటి పెరట్లోకి అప్పుడే వచ్చిన ప్లీడరు గారిని ఓ ముద్దుపెట్టుకుంది. ఇంకేముంది, దాంతో పెద్దగలాటా అయింది. ప్రక్కింటి ప్లీడరుగారు పెద్దకేక లెట్తూ వీధిలోకి వచ్చారు. దాంతో మరి నలుగురు పెద్దమనుషులూ మా వీధి తలుపుతట్టి మంచినిద్రలో వున్న మా నాన్న గారిని లేపారు. వీళ్లందరూ పెరట్లోకి వచ్చారు. అదేసమయాన హరినాన్న, ఆనంద్ నాన్న ఈ సంగతి విని మా పెరట్లోకివచ్చారు. మేము ముగ్గురమూ చిక్కుకు పోయాము. మా నాన్న గారు, హరినాన్న, ఆనంద్‌నాన్న, ప్లీడరుగారిని సమాధాన పరిచి పంపేశారు. హరి, ఆనంద్ వాళ్ళతండ్రులతో వాళ్లిండ్లకి వెళ్లిపోయారు. ఇక మా పెరట్లో మిగిలినవల్లా మా నాన్నగారూ నేనూ. నా పై ప్రాణాలు పైనే ఎగిరిపోయాయి. ఆయన మదీయ ఖడ్గరాజంబు నూడ లాక్కొని దాంతో వీపుమీద రెండు దెబ్బలు చదివించారు. అంతటితో వూరుకోక ఆయన "వెధవాయ్ ఇదిటోయ్ నీవు చేస్తున్న పని? చదువూ సంధ్యా మానేసి మళ్ళీ ఈ వెధవ వేషాలువెయ్యి, ఒళ్ళు చీరేస్తా" అంటూ చల్లని ఆశీర్వాదాలు చేశారు. ఇంక ఆ దెబ్బతో నేను మళ్లీ సినీమా వేషాలువేస్తే ఒట్టు.

బాలలూ! మీరు సినీమాలు చూస్తే చూడొచ్చు కాని అంతటితో వూరుకోండి. నాకు మల్లే హీరో ఫీట్సు చేయకండి. చూచిన చిత్రంలో మంచిని మాత్రమే గ్రహించి మన విద్యాబుద్ధులు పెంపొందించు కోవాలని నాచిన్న సలహా. మరి మీ అందరకూ నా దసరా జే జేలు. ★



దసరా పులివేషం —గోవాడ జయప్రభావతి (15) విజయవాడ.

పాపాయి-జాబిల్లి

బొమ్మకంటి ఆండాళ్ తాయారు (13

తెల్లన్ని వెన్నెల్లో
చల్లన్ని గాలుల్లో
ముద్దు చెల్లికి గోరు
ముద్ద పెడుతోందమ్మ.
పండు వెన్నెల రాయి
నిండు చంద్రుని పాప
రెప్ప వేయక చూచి
చూచి ఇట్లంది:

పాప: చంద్రునికి అమ్మెవరె?
చెప్పవే అమ్మా!

అమ్మ: చంద్రునికి అమ్మేమిటే వెర్రి తల్లి!
చిలిపి ప్రశ్నలు మాని తినవమ్మ బువ్వ-

పాప: చంద్రునికి అమ్మెవరె - చెప్పవే అమ్మా!
చెప్పకుంటే నేను - బువ్వ తిననమ్మా!

అమ్మ: మారాము సేయకే - మా మంచి పాప
చందమామకు అమ్మ - నీలి మేఘమ్ము:

పాప: చూడు అటు చూడవే అమ్మ తొందరగ
ఏడీ ఎచటికి వెళ్ళినాడె జాబిల్లి?


అమ్మ: జాబిల్లి వాళ్ళమ్మ వెంట వెళ్ళాడే
జాలము సేయకా బువ్వ తిను చిట్టీ!

పాప: చంద్రుణ్ణి ఇక్కడికి రమ్మనవె అమ్మా!
చంద్రుడూ నే నాడుకొంటాము అమ్మ

అమ్మ: జాబిల్లి ఇప్పటికి రాడె ఓ చిట్టీ
గబ గబా బువ్వ తిని పడుకోవె తల్లీ!


పాప: అటులయితె నే బువ్వ-అసలె తిననమ్మా!
అమ్మపుడు వెళ్ళింది - అద్దమ్ము తెచ్చింది
అల్లరి పాపాయి కద్దమ్ములోన
'అడుగో చంద్రుడు చూడు'
అంటు చూపించింది.

అద్దములో చంద్రుణ్ణి చూసింది పాప
ఆనందముతో గంతు లేసింది పాప
చంద్రుడొచ్చాడంటు చెంగు నెగిరింది,
అద్దములో చంద్రుణ్ణి ముద్దెట్టుకుంది!



గొల్లపడుచు — యస్. శేఖర్ (

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Ch



బీచిలో ముచ్చటగా ముగ్గురు

—ఫొటో: పి. సి. ఎమ్. ఈశ్వరబాబు, మద్రాసు.


నేడే చూడండి !
నాగూర్ సినీ ప్రొడక్షన్సు వారి
ఇద్దరు పెళ్ళాలు
యం. వి. రాజమ్మ · పి. యస్. ఆర్
యన్. టి. రామారావు · శివరావు
జమున · నటించినది....
డైరెక్టర్ · నాగూర్